జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 97 విశాఖపట్నం బుధవారం 22 డిసెంబరు 2021 8 పేజీలు వెల : 5.00



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523


## సీఎం జగన్ చేతుల మీదగా..

# జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం...

### జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తణుకులో లాంఛనంగా ప్రారంభించారు

### ఇల్లు అంటే ఇటుకలు, స్టీలుతో కట్టిన కట్టడం కాదు: సీఎం జగన్



తణుకు, డిసెంబరు 21 (ప్రజాపాలన ప్రతినిధి) : జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ద్వారా ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. 'ఇప్పటి వరకు 31లక్షల ఇళ్ల పట్టాలను పంపిణీ చేశాం. చరిత్రలో కనీవినీ ఎరగని విధంగా సొంతింటి కల నెరవేరుస్తున్నాం. 50 లక్షల మంది కుటుంబాలకు మంచి జరిగే రోజు ఇది. ఇల్లు అంటే ఇటుకలు, స్టీలుతో కట్టిన కట్టడం కాదు. సుదీర్ఘకాలం పడిన కష్టానికి ప్రతిరూపం ఇల్లు. గతంలో నివసించే హక్కు స్థానంలో సర్వహక్కులతో రిజిస్ట్రేషన్ చేయించాము. 26వేల కోట్ల రూపాయల విలువైన 31 లక్షల ఇళ్లు మంజూరు చేశాము. ఈ పథకం కింద దాదాపు రూ. 10వేల కోట్ల రుణమాఫీ చేశాము. రూ. 6వేల కోట్ల రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ ఛార్జీల మినహాయింపు ఇచ్చాము. 52లక్షల మందికి ఇచ్చే ఆస్తి విలువ అక్షరాలా రూ.లక్షా 58వేల కోట్లు. అందరూ లబ్ధి పొందాలనే ఆలోచనలో భాగంగానే జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ఉగాది వరకు పొడిగిస్తున్నాం' అని సీఎం జగన్ అన్నారు.

**పేదల గురించి ఆలోచించే వ్యక్తి సీఎం జగన్ మాత్రమే**

టీసీఎస్ ఉద్యోగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. ఓటీఎస్ పథకం మా కుటుంబానికి ఎంతో స్వాంతన కలిగించింది. రాష్ట్రంలో పేదల గురించి సీఎం జగన్ ఆలోచించినంతగా మరే వ్యక్తి ఆలోచించలేరు. ఈ పథకంపై టీడీపీ నాయకులు మా ఇంటికి వచ్చి ప్రభుత్వం వచ్చాక రూపాయి లేకుండా ఇంటి పట్టా ఇస్తామని చెప్పారు. ఆ విషయం వినగానే నాకు నవ్వొచ్చింది. నాతో మాట్లాడిన పాలకులే మూడేళ్ల కింద అధికారంలో ఉన్నారు. ఆనాడు ఏమీ చేయక ఇప్పుడు ఏదో చేస్తామని మభ్యపెట్టడం టీడీపీ నాయకులకే సాధ్యమని అన్నారు.

## వ్యవసాయం.. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో..


# పెట్టుబడులు పెంచండి..

### కంపెనీల సీఈవోలకు ప్రధాని మోడీ సూచన!



ఢిల్లీ: వచ్చే ఏడాది బడ్జెట్ సిద్ధం చేయడానికి అవసరమైన ఇన్‌పుట్‌ల కోసం బ్యాంకింగ్ నుంచి టెలికాం, ఎలక్ట్రానిక్స్, హెల్త్, హాస్పిటాలిటీ అలాగే ఇతర రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లతో ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమయ్యారు. గత వారం, ఆయన ప్రముఖ ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ క్యాపిటల్ ప్లేయర్‌లను కలుసుకున్నారు. భారతదేశంలోకి పెట్టుబడులను తీసుకురావడానికి సూచనలను కోరారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2022న బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ప్రతి రంగంలోనూ మన పరిశ్రమలు ప్రపంచంలోని టాప్ 5లో ఉండాలని దేశం కోరుకుంటోందని.. ఇందుకోసం మనం సమిష్టిగా కృషి చేయాలని ప్రధాని ఈ సందర్భంగా వారికి చెప్పారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల్లో కార్పొరేట్ రంగం ఎక్కువ పెట్టుబడులు పెట్టాలని, సహజ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని ఆయన అన్నారు. దేశ ఆర్థిక ప్రగతికి ఊతమిచ్చే ఇలాంటి చర్యలన్నీ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. సమ్మతి భారాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారించడం (మిగతా 2లో..)

## ఏపీకి ప్రత్యేక హెూదా బదులుగానే ప్యాకేజీ: కేంద్రం




న్యూఢిల్లీ: విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదాకు బదులుగానే ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇచ్చామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. రాజ్యసభలో మంగళవారం వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఇటీవల నీతి అయోగ్‌తో జరిపిన సమావేశంలో విజ్ఞప్తి చేసిన విషయం వాస్తవమేనని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక హెూదా కలిగిన రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలలో 90 శాతం కేంద్రం వాటా, 10 శాతం రాష్ట్ర వాటా ఉంటుందని ఆయన తెలిపారు. ఆ మేరకు పొందే ఆర్థిక ప్రయోజనాలను ప్రత్యేక ఆర్థిక సహాయం కింద రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిన దరిమిలా ప్యాకేజీని కేంద్రం ప్రకటించిందని ఆయన చెప్పారు.

## మీరే పరిష్కరించుకోండి..

### విద్యుత్ సమస్యపై ఏపీ, తెలంగాణకు కేంద్రం సూచన




న్యూఢిల్లీ: విద్యుత్ బకాయిల చెల్లింపు వ్యవహారంలో వివాదాలను రాష్ట్రాలే పరిష్కరించుకోవాలని కేంద్ర విద్యుత్ శాఖ స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నెలకొన్న వివాదం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నందున సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఉభయులకు సూచించినట్లు రాజ్యసభలో కేంద్రం వెల్లడించింది. వైసీపీ సభ్యుడు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఇంధన శాఖ మంత్రి ఆర్కే సింగ్ ఈ సమాధానం ఇచ్చారు.

### వారానికి 4 రోజులపని

(వివరాలు 7లో..)

## ఫస్ట్ క్లాస్ గోవాలో థర్డ్ క్లాస్ నేతలు ఉన్నారు: కేజ్రీవాల్



పనాజీ: గోవా ఫస్ట్ క్లాస్ రాష్ట్రమని అయితే అక్కడ థర్డ్ క్లాస్ నేతలు ఉన్నారని భారతీయ జనతా పార్టీని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్. గోవా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంగళవారం పనాజీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార బీజేపీ సహా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. "గోవా ఫస్ట్ క్లాస్ రాష్ట్రం. కానీ ఈ రాష్ట్రాన్ని థర్డ్ క్లాస్ నేతలు ఏలుతున్నారు. గోవాకు ఇంకా మంచి రాజకీయ నాయకులు కావాలని నేను అనుకుంటున్నాను. గోవాలో ఇప్పటి వరకు ఉన్న పార్టీలే దేశంలోనూ ఉన్నాయి. ఈ 60 ఏళ్లలో అవినీతిని వారేమైనా అంతం చేయగలిగారా? కానీ మేము అధికారంలోకి రాగానే గోవాను అవినీతి రహిత రాష్ట్రంగా మారుస్తాం" అని కేజ్రీవాల్ అన్నారు.

## క్షమాపణ చెప్పారు, మంత్రిని అలానే ఉంచారు: రాహుల్



న్యూఢిల్లీ: లఖింపూర్‌లో రైతులను కారుతో తొక్కిచంపించిన ఘటనలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా తేనిని మంత్రి పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి డిమాండ్ చేశారు. రైతులకు క్షమాపణ చెప్పి, మంత్రిని మాత్రం పదవి నుంచి తొలగించలేదని మోదీపై విమర్శలు గుప్పించారు. అజయ్ మిశ్రాను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభ, రాజ్యసభలో విపక్ష ఎంపీలు మంగళవారంనాడు నిరసన ప్రదర్శన నిర్వహించారు. పార్లమెంటులోని గాంధీ విగ్రహం నుంచి విజయ్ చౌక్ వరకూ ఈ ప్రదర్శన నిర్వహించారు. అజయ్ మిశ్రాను పదవి నుంచి తొలగించాలని, ఆయనపై కేసు నమోదు చేయాలని ఎంపీలు నినాదాలు చేశారు. విపక్ష ఎంపీల నిరసన ప్రదర్శనలో పాల్గొన్న రాహుల్ గాంధీ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, లఖింపూర్ ఘటనపై విపక్షాలు మరోసారి తమ వాణి వినిపించాల్సి వస్తోందని అన్నారు. మంత్రి కుమారుడు రైతులను పొట్టనపెట్టుకున్నారని, ఇది మామూలు ఘటన కాదని, దీని వెనుక కుట్ర ఉందని నివేదిక పేర్కొందని, అయినా ప్రధాని దీనిని ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. "మీరు (ప్రధాని) క్షమాపణలు (రైతులకు) చెప్పారు. కానీ మంత్రిని మాత్రం తొలగించలేకపోయారు" అని రాహుల్ నిలదీశారు. కేంద్రం తక్షణం మంత్రికి ఉద్వాసన పలకాలని డిమాండ్ చేశారు.




# జగనన్న సంపూర్ణ గృహ హక్కు రిజిష్టర్ డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న మంత్రి కొడాలి



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 21:గుడివాడ లో లబ్ధిదారులకు జగనన్న సంపూర్ణ గృహ హక్కు రిజిష్టర్డ్ దస్తావేజులను అందజేస్తున్న మంత్రి కొడాలి నాని జిల్లా కలెక్టర్ నివాస్ తో సమీక్షించిన మంత్రి కొడాలి నాని రాష్ట్రంలో 51 లక్షల మందికి సంపూర్ణ గృహ హక్కు కల్పిస్తున్న సీఎం జగన్మోహనరెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని పథకం లబ్ధిదారులకు రిజిష్టర్డ్ దస్తావేజుల పంపిణీ రాష్ట్రంలో 51 లక్షల మందికి నివశించే హక్కు మాత్రమే ఉన్న ప్రభుత్వ ఇళ్ళలోని వారికి సంపూర్ణ హక్కును జగనన్న సంపూర్ణ గృహ హక్కు ద్వారా సీఎం జగన్మోహనరెడ్డి కల్పిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలోని అలంకృత ఫంక్షన్ హాల్లో జగనన్న సంపూర్ణ గృహ హక్కు లబ్ధిదారులకు రిజిష్టర్డ్ దస్తావేజులను మంత్రి కొడాలి నాని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో 24 వేల 343 మంది లబ్ధిదారులు బ్యాంక్ల నుండి రుణాలను తీసుకుని సకాలంలో చెల్లించారన్నారు. వీరందరి స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి పట్టాలను ఇంటి దగ్గరే అందజేస్తామన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో సీఎం జగన్మోహనరెడ్డి రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారన్నారు. జగనన్న సంపూర్ణ గృహ హక్కు ద్వారా దాదాపు రూ.10 వేల కోట్ల రుణమాఫీతో పాటు రూ .6 వేల కోట్ల స్టాంప్ డ్యూటీ ఛార్జీల మినహాయింపు లబ్ధిదారులకు అందుతుందన్నారు. ఈ పథకం పూర్తి స్వచ్ఛంధమని చెప్పారు. లబ్ధిదారులు ఇంటిపై పూర్తి హక్కును పొందడం ద్వారా ఇంటిని అమ్ముకోవచ్చని, బహుమతిగా ఇవ్వొచ్చని, వారసత్వంగా అందించవచ్చు న్నారు. కుటుంబ ఆర్థిక అవసరాలకు అవసరమైతే తనఖా పెట్టుకుని బ్యాంక్ల నుండి రుణం కూడా పొందవచ్చన్నారు. లబ్ధిదారులు చెల్లించాల్సిన అసలు, వడ్డీ ఎంత ఉన్నప్పటికీ గ్రామాల్లో రూ.10 వేలు, మున్సిపాలిటీల్లో రూ. 15 వేలు, కార్పోరేషన్లలో రూ.20 వేలు చెల్లిస్తే మిగతా మొత్తం మాఫీ అవుతుందన్నారు. చెల్లించాల్సిన వడ్డీ, అసలు మొత్తం రుసుం కంటే తక్కువ ఉంటే ఆ తక్కువ మొత్తానికే పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. లబ్ధిదారుడి స్థిరాస్థిని 22 ఎ నిషేధిత భూముల జాబితా నుండి తొలగిస్తామని, దీనివల్ల లబ్ధిదారుడు తన ఇంటిపై ఎటువంటి లావాదేవీలైనా జరుపుకోవచ్చన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవచ్చని, రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీల నుండి పూర్తి మినహాయింపు లభిస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం సబిజిస్ట్రార్ కార్యాలయాల్లో పడిగాపులు కాయాల్సిన అవసరం లేదన్నారు. ఈ పథకం కింద పొందిన పట్టా ద్వారా క్రయ విక్రయాలకు ఏ విధమైన లింక్ డాక్యుమెంట్లు అవసరం లేదని మంత్రి కొడాలి నాని వివరించారు. అనంతరం సీఎం జగన్మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా జడ్పీచైర్పర్సన్ ఉప్పాల హారిక - రాము దంపతులచే మంత్రి కొడాలి నాని కేక్ను కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా కలెక్టర్ జే నివాస్, జాయింట్ కలెక్టర్లు డాక్టర్ కే మాధవీలత, శ్రీవాసు నుపూర్ అజయ్ కుమార్, కే మోహనరావు, జడ్పీటీసీ సభ్యుడు గోళ్ళ రామకృష్ణ, ఎంపీపీలు పెయ్యల ఆదాం, జి పుష్పరాణి, గుడివాడ ఆర్డీవో జీ శ్రీనుకుమార్, మున్సిపల్ కమిషనర్ పీజే సంపత్ కుమార్, హౌసింగ్ వీడీ కే రామచంద్రన్, ఈఈ శ్రీదేవి, డీఈ రామోజీనాయక్, వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు ఉప్పాల రాము, మండలి హనుమంతరావు, పాలేటి చంటి, మట్టా జాన్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.





## సంక్షేమపథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కింది:చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

చీరాల(ఒంగోలు) : దేశంలోని పలురాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉండేలా, సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మరియు కరణం వెంకటేష్ ల ఆధ్వర్యంలో, డాక్టర్ అమృతపాణి అధ్యక్షతన, సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినవేడుకలు మరియు సెమిక్రిస్మస్ వేడుకలు కనుల పండువగా జరిగాయి.సి.ఎం.జగన్ జన్మదినవేడుకలలో భాగంగా, చీరాల గోరంట్ల హాస్పిటల్ నుండి ర్యాలీగా బయలుదేరి, చీరాల గడియారస్తంభం సెంటర్లోని, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాబిషేకంచేసి, తదుపరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎన్.ఆర్ పీ.ఎం హైస్కూల్ నందు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మరియు సెమి క్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రేడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని, కేక్ కట్ చేసి, సెమి క్రిస్మస్ కేక్ కట్ చేసి, నిరుపేద మహిళలకు 5000 మందికి, చీరలు పంపిణీ చేసి, తదుపరివేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీలో, సెమిక్రిస్మస్ వేడుకలు మరియు పారిశుద్ధ్యకార్మికులకు బట్టలపంపిణీ మరియు మొక్కలు నాటేకార్యక్రమంలో, శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ యువ నేత కరణం వెంకటేష్ బాబు,లు పాల్గొన్నారు.అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణ మూర్తి, మాజీ మంత్రి డాక్టర్.పాలేటి రామారావు, కరణం వెంకటేష్ బాబు,రాష్ట్రవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అమృతపాణి,మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, దేవాంగ కార్పోరేషన్ ఛైర్మన్ బీరక సురేంద్ర,వైస్ చైర్మన్ లు జైసన్ బాబు, రామ సుబ్బులు, రాష్ట్ర అర్బన్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, మున్సిపల్ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జ్ లు,నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా బిల్లులు రాష్ట్రపతికి పంపండి..కేంద్రానికి పంజాబ్ లేఖ

న్యూఢిల్లీ: పవిత్ర గ్రంథాలు, ప్రార్థనా స్థలాలను అపవిత్రం చేసే వారికి కఠినంగా శిక్షించాలని కోరుతూ పంజాబ్ అసెంబ్లీలో 2018లో ఆమోదించిన రెండు బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం పొందేలా చూడాలని కేంద్రాన్ని పంజాబ్ సర్కార్ కోరింది. ఇటీవల పంజాబ్లో అపవిత్ర చర్యలకు పాల్పడిన ఇద్దరిని మూకదాడుల్లో కొట్టి చంపిన నేపథ్యంలో ఆ రాష్ట్ర సర్కార్ కేంద్రానికి తాజా విజ్ఞప్తి చేసింది. పవిత్ర గ్రంథాలను (గురుగ్రంథ్ సాహిబ్, భగవద్గీత, ఖురాన్, బైబిల్) అపవిత్రం చేసే వారికి జీవిత ఖైదు విధించేందుకు ఉద్దేశించిన క్రిమినల్ ప్రొజీజర్ కోడ్ (పంజాబ్ అమెండమెంట్) బిల్లు-2018, ఐపీసీ (పంజాబ్ అమెండ్మెంట్) బ్లిలు-2018 గవర్నర్ ఆమోదం పొందాయని, రాష్ట్రపతి ఆమోదానికి వేచి ఉన్నాయని ఆ లేఖలో కేంద్రానికి పంజాబ్ సర్కార్ తెలియజేసింది. కేంద్రం హెూం మంత్రి అమిత్షాకు పంజాబ్ ఉప ముఖ్యమంత్రి సుఖ్జీందర్ సింగ్ రాంధ్వా ఈ మేరకు లేఖ రాశారు.

## కుటుంబ కలహాలు నేపథ్యంలో భార్యను హత్య చేసి ఆత్మహత్య చేసుకున్న భర్త



పొన్నూరు, డిసెంబర్ 21(ప్రజా పాలన ప్రతినిధి) కుటుంబ కలహాల నేపధ్యంలో భార్యను హత్య చేసి అనంతరం ఉరి వేసుకొని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలం లోని పచ్చలతాడిపర్రు గ్రామంలో చోటుచేసుకుంది.పొన్నూరు రూరల్ సిఐ ఏ. శ్రీనివాస్ తెలిసిన వివరాల ప్రకారం పచ్చలతాడిపర్రు గ్రామానికి చెందిన యువకుడు దక్కుమల్ల నాగేశ్వరరావు (26)కు వడ్డీ ముక్కలు గ్రామానికి చెందిన మనీషా కు 6 సంవత్సరాల క్రితం వివాహమైంది.గత నాలుగు నెలలుగా కుటుంబ కలహాలు కారణంగా విరిరువురు విడిగా ఉంటున్నారు.అయితే సోమవారం చీటి డబ్బుల కోసం మనిషి భర్తకు పోను చేసింది.ఇంటికి వస్తే ఇష్ట అనడంతో సోమవారం రాత్రి మనీషా తల్లి రత్న కుమారి కలసి పచ్చల తాడిపర్రు కు వచ్చారు.కుమార్తె ఎంత అల్లుడి ఇంటి వద్ద కూతురుని విడిచి పని మీద తల్లి రత్న కుమారి పొన్నూరు వెళ్ళింది.ఎంత సేపటికి పోను రాకపోవడంతో తల్లి రత్న కుమారి తిరిగి పచ్చల తాడిపర్రు వచ్చింది.ఇంట్లో కూతురు మంచం పై అపస్మారక స్థితిలో పడి ఉండటంతో వెంటనే మనిషాను ప్రయివేటు వైద్యాశాలకు తరలించారు.పరిస్తితులు విషమించడంతో మే రుగైన వైద్యం కోసం నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.వైద్యులు పరీక్షించగా అప్పటికే మనీషా మృతి చెంది ఉన్నదని వైద్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న భర్త నాగేశ్వరరావు బాత్రూమ్ లో ఉరి వేసుకొని నిర్జీవమై ఉన్నాడు.దీనిపై నాగేశ్వరరావు తండ్రి దావీదు ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరి మృత దేహాలను శవ పంచనామా నిమిత్తం నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## యంసిస్ టెక్నాలజీస్కు, 6 గురు సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఎంపిక



చీరాల(ఒంగోలు) : ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ యంసిస్ టెక్నాలజీస్ కు, 6గురు చీరాలలో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా.రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల.లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు.సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల 2001లో స్థాపించబడి ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లి వారి గుర్తింపు మరియు జవహర్లాల్ నెహ్రు టెక్నలాజికల్యూనివర్సిటి, కాకినాడ వారి శాశ్వత గుర్తింపు, యునివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ వారిచే అటానమస్ కాలెజి గా గుర్తింపు, నేషనల్ బోర్డ్ అఫ్ ఎక్రిడిటేషన్ వారిచే 3 సార్లు గుర్తింపు, నాక్ వారిచే 2 సార్లు 'ఏ' గ్రేడ్ గుర్తింపు, యూనివర్సిటి గ్రాంట్స్ కమీషన్ వారిచే 2 (యఫ్) మరియు 12(బి) ద్వారా గుర్తింపు, ఆంధ్రప్రదేశ్ప్రభుత్వము ద్వారా 'ఏ' గ్రేడ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ద్వారా శాశ్వత గుర్తింపు, టైమ్స్ ఆఫ్ ఇండియా, సి.ఇ.జి.ఆర్ సంస్థల సర్వే ద్వారా భారత దేశములోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలో ఒకటిగా గుర్తింపు పొందినట్లు తెలిపారు.సోమవారం నాడు జరిగిన యంసిస్ టెక్నాలజీస్ వారు 2022 సం. ఇంజినీరింగ్ పూర్తి కాబోయే విద్యార్థులకు,వర్చువల్ పద్ధతి ద్వారా నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో, 20మంది వ్రాత పరీక్షలో అర్హత సాధించగా,వారికి జరిగిన టెక్నికల్ ఇంటర్వ్యూలో 10మంది అర్హత సాధించారు. వారికి జరిగిన ఆన్లైన్ గ్రూప్డిస్కషన్లో 8మంది అర్హత సాధించగా, హెచ్ ఆర్ ఇంటర్వ్యూలో 6గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు.కళాశాల బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగమునుండి ఒక్కరు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగము నుండి 4గురు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ప్రాంగణఎంపికలలో ఎంపికైన విద్యార్థినికి రు. 400లక్షల వార్షిక వేతనము, మరియు ఇతర అలవెన్సులు లభిస్తాయని కళాశాలవీరికి రెండవ సం.నుండి సి,సి స్ - పైథాన్, యాప్టిట్యూడ్, కమ్యూనికేషన్ స్కిల్స్ లో శిక్షణ ఇవ్వడం వలన ఈ ఎంపికలను సాధించినట్లు తెలిపారు.యంసిస్ టెక్నాలజీస్ వారు నిర్వహించిన ప్రాంగణఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు సి.యస్.ఇ.విభాగాధిపతి(ఇన్చార్జి) డా.వై.సౌజన్య కుమారి, ఇసి.ఇ విభాగాధిపతి డా. కె.జగదీష్బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులుఅభినందనలు తెలియజేశారు.

## ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



చీరాల(ఒంగోలు) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి జన్మదినం సందర్భంగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,సోమవారం రాత్రి చీరాల గడియారం స్తంభం సెంటర్ నందు జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి.అమృతపాణి,మున్సి పల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జై సన్ బాబు, రాష్ట్ర డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు,మునిసిపల్ కౌన్సిలర్స్ మించాల సాంబశివరావు, కీర్తి వెంకటరావు,బత్తుల అనిల్,కంపా అరుణ్, ఉల్లిపాయల సుబ్బయ్య, చీమకుర్తి బాలకృష్ణ,గుంటూరు ప్రభాకర్రావు, గొట్టిపాటి ఎబినేజర్,వార్డ్ ఇంఛార్జి లు సురేష్ , మెహమూద్ , కోలా శివ కృష్ణ , సుభాని, కోడూరి ప్రసాద్ రెడ్డి, దాసరి రామకృష్ణ ప్రసాద్, సిక్కకొల్లి వెంకటేశ్వర్లు, నాని,కో-ఆప్షన్ సభ్యులు కబీర్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పొన్నూరు ఎంపీపీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



పొన్నూరు, డిసెంబర్ 21(ప్రజా పాలన ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పొన్నూరు లో ఘనంగా జరిగాయి.ఎంపీపీ భవనం పద్మ లీల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైసీపీ మహిళా సేవ సంక్షేమ అధ్యక్షురాలు , గుంటూరు జిల్లా కార్యదర్శి శ్రీ రెడ్డి పాల్గొన్న కార్యక్రమంలో అమ్మ సేవా నిలయం వృద్దుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. వేడుకలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు మంచి చేస్తూ సుపరి పాలన అందిస్తున్నముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకున్నారు.అనంతరం చీరలు పంపిణీ చేయడం జరిగింది. పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు



చీరాల(ఒంగోలు) : చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ నాయకత్వంలో , ఏపీ సీఎం. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.వేటపాలెం జెడ్ పి టి సి బండ్ల తిరుమలాదేవి అధ్యక్షతన, శాంతినికేతన్ మహిళా మండలి సమక్షంలో, అధిక సంఖ్య లో మహిళలు పాల్గొనగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 49వ పుట్టినరోజు వేడుకలు, రామన్నపేట జడ్పిటిసి ఇంటి వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానంతరం ప్రకాశం జిల్లా విద్యా వైద్య విభాగాలకు సంబంధించి, తిరుమలాదేవిని కమిటీలో సభ్యులుగా ఎంపిక అయినందుకు, శుభాకాంక్షలు తెలియజేస్తూ, బండ్ల తిరుమలా దేవి, బండ్ల బాబు దంపతులను, మహిళలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శాంతినికేతన్ మహిళామండలి అధ్యక్షులు గుమ్మడి సుశీల, మూడో వార్డు మెంబరు బులసల.రామలక్ష్మి,సమైక్య అధ్యక్షురాలు బండ్ల విజయ, ప్రసన్న లక్ష్మి, రేణుక దేవి గౌరీ రత్నం రాధాదేవి, సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆమంచి ఆధ్వర్యంలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



చీరాల(ఒంగోలు) : నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో, చీరాల, వేటపాలెం మండలాల పరిధిలో, పలుచోట్ల ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలను, అత్యంత ఘనంగా నిర్వహించారు. జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా, ఆమంచి ఆధ్వర్యంలో, పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు, పేద మహిళలకు చీరలు పంపిణీ, తదితర పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత కేకును కట్ చేసి, ముఖ్యమంత్రి జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, కేకును అందరికీ పంచిపెట్టారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినసందర్భంగా, పేరాలలోని ఎ.ఆర్.యం.హైస్కూల్ (పేరాల హైస్కూల్)ప్రాంగణంలో, నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో, మహిళలకి అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి. చైర్మన్ మార్పు గ్రిగొరీ,చీరాల జడ్పీటీసీ ఆకురాతి పద్మిని దేవి,కౌన్సిలర్లు పాపిశెట్టి సురేష్,యాతం మేరిబాబు,ఎల్.ఐ.సి సుబ్బారావు,సీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడులు పెంచండి..

(మొదటి పేజీ తరువాయి)

గురించి కూడా ఆయన చెప్పారు మరియు సమ్మతి గురించి సలహాలను కూడా కోరారు.

పీఎంకు కంపెనీల సీఈవోల ప్రశంసలు

సమావేశంలో పాల్గొన్న కంపెనీల సీఈవోలు తమ అభిప్రాయాలను ప్రధానికి వివరించారు. ప్రైవేట్ రంగంపై విశ్వాసం ఉంచినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. పీఎం గతిశక్తి, ఐబీసీ వంటి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను కొనియాడారు. దేశంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ను మరింత ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి కూడా వారు ప్రస్తావించారు. %జ్రూ%26 వద్ద భారతదేశం యొక్క నిబద్ధత.. లక్ష్యాలను సాధించడంలో పరిశ్రమ ఎలా దోహదపడుతుందనే దాని గురించి కూడా వారు ప్రధానికి తమ సూచనలు అందచేశారు. ఈ సందర్భంగా టిసిఎస్ సిఇఒ రాజేష్ గోపీనాథన్ మాట్లాడుతూ, "పరిశ్రమలోని ప్రతి రంగంలో, ప్రపంచంలోని మొదటి ఐదు స్థానాల్లో భారతదేశం ఉండాలని ప్రధాన మంత్రికి స్పష్టమైన విజన్ ఉంది." అన్నారు.

## ఏకగ్రీవంగా యస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) పట్టణ యస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక గౌరవాధ్యక్షులుగాఊసాసుబ్బారావు,అధ్యక్షులు. మేకల. కోటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి. షేక్ జమ్షీర్ బాష్ధక కార్యదర్శి. ఇ.హనుమంతునాయక్ . జిల్లాకౌన్సిలర్స్ గా పోటు.శ్రీనివాసరావు, వినుకొండ. అక్కయ్య,ఇనకొల్లు. అంకమ్మరావు,,చిలకావీరయ్య,సిపియస్ కన్వీనర్ గా యన్ కాలేషా,అసోసియేట్ అధ్యక్షులుగా యం.చినవేంకటస్వామి, అదనపుప్రధానకార్యదర్శిగా. పి.సాగర్ బాబు, ఉపాధ్యక్షులుగా కుంభా.ఏడుకొండలు, టి.అనురాధ. వి.జయప్రకాష్. యం.రామాంజనేయులు, కార్యదర్శులుగా అట్లూరి.శ్రీనివాసరావు, టి.రాజేష్.టి.కుమారి. షేక్.ఫరీసా, ఫైనాన్స్ కమిటీ సభ్యులు.బి.వి.నాయక్ యం.జ్యోతిక,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం.. అందరికి పర్వదినం



బాపట్ల ప్రజాపాలన బ్యూరో : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు మన ప్రియతమ నాయకులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ని సచివాలయం వర్ద నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు శ్రీ తాంద్ర సాంబశివరావు మరియు వైసీపీ ఇంచార్జి కుంటా రత్నబాబు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు పంచి ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు జరపటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పదం లో నడిపిస్తున్న జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, వాలంటీర్లు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్ పాలెంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



నరసాపురం, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండలంలోని యర్రంశెట్టి వారిపాలెం గ్రామ సచివాలయంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగముత్యమాంబ, ఎఎంసి వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకటనరసింహారావు (బాబులు) ముఖ్య అతిథులుగా పాల్గొని కేకు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించారని ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేయడానికి గ్రామ సచివాలయ వ్యవస్థను స్థాపించారని హెల్త్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేశారని అన్నారు. రైతు భరోసా కేంద్రాలు గ్రామస్థాయిలో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని గ్రామ అవసరాలకు అనుగుణంగా వాటిని తీర్చిదిద్దటం అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ తెలగంశెట్టి వాసు, వైసిపి గ్రామ అధ్యక్షుడు నాగేశ్వరరావు, పంచాయతీ బోర్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో జగనన్న పాలన: ఎమ్మెల్యే విడదల రజిని



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్పూర్తిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన పరిపాలన కొనసాగిస్తున్నారని చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని తెలిపారు. జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సదర్భంగా మంగళవారం స్థానిక నరసరావుపేట సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే విడదల రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయం, సామాజిక స్వేచ్ఛ కోసం పరితపించారని తెలిపారు. తమ పరిపాలన కూడా ఆ దిశగానే సాగుతోందని తెలిపారు. కులమతాలకతీతంగా సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందిస్తున్న ప్రభుత్వం తమదేనని చెప్పారు. బడుగు, బలహీనవర్గాల వారిని ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు ఎన్నో పథకాలు ఈ రోజు రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. ఎస్సీలు, ఎస్టీల బ్యాంకు ఖాతాలకు నేరుగా డబ్బు జమ అవుతోందన్నారు. ప్రభుత్వ పథకాల వల్ల ఈ రోజు అట్టడుగు వర్గాల వారు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. జగనన్న పుట్టిన రోజు నాడు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసుకునేందుకు శంకుస్థాపన చేయడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న సంపూర్ణ గృహ కు పథకం పేదలకు వరం : ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి



కావలి డిశంబర్ 21ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సంపూర్ణ గృహ పథకం పేదలకు ఒక వరం అని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మంగళవారం సీఎం జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ మన్నేమాల సుకుమార్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. మెగా రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు ,అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు జగనన్న శాశ్వత గృహ హక్కు పత్రాలను ఎమ్మెల్యే ,ఆర్డిఓ శీనా నాయక్ తో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ గృహ కు ద్వారా లబ్ధిదారులకు ఇంటి పై పూర్తి హక్కులను పొందుతారని లబ్ధిదారుడు సదరు ఇంటిని అమ్ముకోవచ్చు అని లేక బహుమతిగా ఇవ్వవచ్చని తెలియజేశారు. కుటుంబ ఆర్థిక అవసరాలకు అవసరమైతే తనఖా పెట్టుకుని బ్యాంకుల నుంచి రుణం పొందవచ్చని చెప్పారు. ప్రభుత్వానికి అసలు వడ్డీ ఎంత ఉన్నా కేవలం గ్రామాల్లో పదివేల రూపాయలు మున్సిపాలిటీలలో పదిహేను వేల రూపాయలు చెల్లిస్తే జగనన్న సంపూర్ణ గృహ కు ద్వారా పూర్తిగా లబ్ధి పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమరా యాదగిరి సుబ్బారాయుడు గుప్తా ,కనుమర్లపూడి నారాయణ ,పందిటి కామరాజు ,గంధం ప్రసన్నంజనేయులు ,జపాని రాఘవులు ,నాయబ్ రసూల్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటిఎస్ వసూళ్లు పేదల మెడకు ఉరితాళ్ళు: జవ్వాజి మదన్ మోహన్



చిలకలూరిపేట :(ప్రజాపాలన ప్రతినిధి)మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం యందు, హౌసింగ్ ఓటిఎస్ పై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి నిరసన తెలియజేసి, ఎంపీడీవో కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ మాట్లాడుతూ, హౌసింగ్ లబ్ధిదారులు స్వచ్ఛందంగా చెల్లిస్తే ప్రభుత్వం వసూలు చేయవచ్చునని, అలా కాక మీరు ఓటిఎస్ స్కీమ్ లోకి రాకపోతే ప్రభుత్వం నుండి వచ్చే ఇతర లబ్ధి ఆగిపోతుందని భయపెట్టడం సమంజసం కాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వ వేధింపులతో విసుగు చెందిన ప్రజలు తమను తదుపరి ఎన్నికలలో గెలిపిస్తారని, తాము అధికారంలోకి రాగానే ఓటిఎస్ ను రద్దు చేసి, ఉచితంగా హౌసింగ్ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్స్ చేస్తామన్నారు. ఓటిఎస్ వసూలు కోసం వచ్చే వారికి తెలుగుదేశం పార్టీ ఇలా హామీ ఇచ్చిందని తమను ఒత్తిడి చేయవద్దని హౌసింగ్ లబ్ధిదారులకు తెలియజేయమని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలవెల్లువతో పాడి రైతుకు గిట్టుబాటు ధర




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : జగనన్న పాలవెల్లువతో పాడి రైతుకు గిట్టుబాటు ధరతో ఆర్థిక భరోసా కొనసాగుతున్న జగనన్న పాలవెల్లువ ట్రయల్ రన్ జిల్లాలో పాడి రైతులకు పూర్వ వైభవాన్ని సంతరించి పెట్టేలా జగనన్న పాలవెల్లువ ప్రణాళిక రూపొందించడం జరిగిదని జిల్లా కలెక్టర్ జె.నివాస్ చెప్పారు . మంగళవారం స్థానిక జాయింట్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఉన్న జగనన్న పాలవెల్లువ కమాండ్ కంట్రోల్ సెంటర్ను జిల్లా కలెక్టర్ జె . నివాస్ సందర్శించారు . జాయింట్ కలెక్టర్లు డా.కె. మాధవిలత , ఎల్ . శివశంకర్లతో కలిసి ఈనెల 14 వ తేదీ నుంచి ప్రారంభమైన పాలవెల్లువ ట్రయల్ తీరు తెన్నులను సంబంధిత అధికారులు , సిబ్బందితో కలెక్టర్ జె . నివాస సమీక్షించారు . ప్రస్తుతం నూజివీడు క్లస్టర్లో ముసునూరు , నూజివీడు , గంపలగూడెం , అగిరిపల్లి , ఏ కొండూరు మండలాల్లో ఈనెల 14 నుంచి , తిరువూరు , చాట్రాయి , విసన్నపేట , రెడ్డిగూడెం మండలాల్లో ఈనెల 21 నుంచి పాల సేకరణ చేపట్టిన ట్రయల్న్ ను నిర్వహణ తీరును పరిశీలించారు . జగనన్న పాలవెల్లువ ద్వారా నూజివీడు క్లస్టర్లోని 9 మండలాల పరిధిలో 96 గ్రామాల్లో పాల సేకరణ ట్రయల్డేన్ ప్రారంభం కాగా ఇంతవరకు సుమారు 18 వేల 974 లీటర్ల పాలను సేకరించారు . మంగళవారం 1617 మంది పాడి రైతులు 3 వేల 462 లీటర్ల పాలను ఆయా పాల కేంద్రాలకు అందజేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ ద్వారా ఆర్థిక పురోభివృద్ధి దిశగా మహిళలు ముందుకు సాగేందుకు దోహదపడుతుందన్నారు . మిగతా డెయిరీలతో పోలిస్తే అధిక ధర పొందడమే కాకుండా పాల బిల్లును 10 రోజులోనే పాడి రైతుల ఖాతాలో జమ అవుతుందన్నారు . పాలలో వెన్న శాతాన్ని ఖచ్చితంగా లెక్కించి రైతులకు మంచి ధర అందించాలనదే జగనన్న పాలవెల్లువ ముఖ్య ఉద్దేశమన్నారు . జగనన్న పాలవెల్లువ ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రతీ పాడిరైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు .

## ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి :తూర్పు నియోజకవర్గం లోని 18వ డివిజన్ లో కార్పొరేటర్ మరియు వి యం సి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోన్ రెడ్డి పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత చాటి చెప్పేలా 18 డివిజన్ లో తూర్పు నియోజకవర్గం ఇంచార్జి శ్రీ దేవినేని అవినాష్ ముఖ్య అతిధిగా విచ్చేసి పెద్ద ఎత్తున మొక్కలు నాటి 18వ డివిజన్ వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం దగ్గర కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ గారు,17వ డివిజన్ కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ మెంబెర్ తంగిరాల రామిరెడ్డి , డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు



నరసాపురం, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి 49వ పుట్టినరోజు సంధర్భంగా మంగళవారం స్థానిక శాసనసభ్యుని కార్యాలయంలో వైసీపీ కేంద్ర పాలకమండలి సభ్యులు పి.డి రాజు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను నియోజకవర్గ వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి ముఖ్యమంత్రి జగన్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయ సమీపంలోని కాటన్ పార్కులో మొక్కలు నాటారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మరియు లెప్రసీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, దుప్పట్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిడి రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ వంటివ్యక్తి మన రాష్ట్రానికి ఉండడం అదృష్టంగా భావించాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయడంలో మన రాష్ట్రం ముందువరుసలో ఉందని అన్నారు. మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి రాష్ట్రాన్ని సమర్ధవంతంగా నడిపించగలిగే వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు, జడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, వైస్ చైర్మన్ కామన నాగిని బాలసత్యనారాయణ, వైసీపీ పట్టణ అధ్యక్షుడు భూసారపు జయప్రకాష్, నాయకులు దొంగ మురళీకృష్ణ, వైకేయస్, కావలి నాని, చాగంటి సత్యనారాయణ, బులిమస్థాన్, జేవీఆర్, ఉంగరాల రమేష్, కడలి రాంబాబు, కాగిత సత్యవాణి, గోరు సత్తిబాబు, పప్పుల రామారావు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి )సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు వంజా ముత్తయ్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు వారి ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఏసుక్రీస్తు రాకతో ఈ దేశంలో చాలా అద్భుతాలు జరిగాయని, పలువురు కి సేవ చేయాలనే ఆలోచన ఆయన తత్వంలో నుంచి వచ్చిన తర్వాత పరస్పర సహాయ సహకారాలతో పాటు మానవ సంబంధాలు బల పడ్డాయని నాయకులు పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శం వంటిదని నాయకులు కొనియాడారు. పలువురు నాయకులు పరస్పరంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రమణ్యం, రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ గౌస్ ,జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తోటరాజారమేష్, హ్యూమన్ రైట్స్ చైర్మన్ అబ్దుల్ మునాఫ్,, బీసీ నాయకులు గుంజి వెంకటేశ్వర్లు ,వేముల శ్రీనివాస రావు , కాకుమాను వెంకట్,సావావిజయ్, దళిత నాయకులు మాదాసు నిరీక్షణ,యామర్తి కోటేశ్వరరావు, బొంత ప్రభుదాస్,మండే ప్రసాద్, సాతులూరి బసవయ్య, సుబ్బారావు, దేవరకొండ నాగేశ్వరావు, అల్లడి హరిబాబు,మస్తాన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు..


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| | | Cherukupalli | 79958 56068 |
| Vijayawada | 76600 27670, 900062111 | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 22, డిసెంబరు 2021

# చలిపులితో పోరాటం!

దేశమంతా గజగజ వణుకుతోంది. ఉత్తరాది నుంచి దక్షిణాది దాకా డిసెంబర్ నాటికే చలి పులి చేతికి చిక్కి, జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తీవ్రమైన శీతల గాలులతో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. తత్ఫలితంగా తలెత్తుతున్న అనారోగ్య పరిణామాలు ఆందోళన రేపుతున్నాయి. దేశరాజధానిని చలి గాలి బలంగా తాకింది. ఢిల్లీలో ఈ సీజన్‌లోకెల్లా అతి తక్కువ ఉష్ణోగ్రత (3.1 డిగ్రీలు) సోమవారం నమోదైంది. కొద్దిరోజులుగా శ్రీనగర్‌లో వరుసగా రెండు రాత్రుళ్ళు మైనస్ 6 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు పడిపోయింది. రాజస్థాన్‌లోని చురూలో ఏకంగా మైనస్ 0.5 డిగ్రీలకు వచ్చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో హైదరాబాద్ సహా అనేక ప్రాంతాలు చలితో గడగడలాడుతున్నాయి. శీతల, అతి శీతల గాలుల గుప్పెట్లో ఉత్తర భారతావని ఉందని భారత వాతావరణ శాఖ శనివారం ప్రకటించింది. కొద్ది రోజుల పాటు బాధలు తప్పవని హెచ్చరించింది. ఢిల్లీ, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్ము కాశ్మీర్, లద్దాఖ్, గిల్గిత్ బాల్టిస్తాన్, ముజఫరాబాద్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లు ఇప్పటికే తీవ్రమైన చలి గాలుల్లో చిక్కుకున్నాయి. మార్గశిర, పుష్య మాసాల హేమంత ఋతువులో శీతల పవనాలు, హిమ శీకరాలు సాధారణమే. కానీ, ప్రకృతి కోపించినట్లు ఇంతలేసి చలి మాత్రం ఇటీవలి అసాధారణం. 1991 నుంచి 2019 మధ్య మూడు దశాబ్దాల్లో శీతల గాలులు విజృంభిస్తున్నాయనీ, గత రెండు దశాబ్దాల్లో 4,712 మంది చనిపోయారనీ అధికారిక లెక్క. మానవ తప్పిదాల వల్ల ఎండాకాలంలో ఎండ, వానాకాలంలో వాన, శీతకాలంలో చలి మూడూ దుర్భరస్థాయికి ఎగబాకడం ఇప్పుడు ప్రపంచవ్యాప్త ఆందోళనకర పరిణామం. ఉష్ణోగ్రతల్లోని భారీ మార్పులు వ్యవసాయం, పశుసంపద, జీవనోపాధి, పర్యావరణం, ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతున్నాయి. సాక్షాత్తూ ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) ఆ మాట చెప్పింది. వర్ధమాన దేశాల్లో ఏటా పెద్ద సంఖ్యలో మరణాలూ సంభవిస్తున్నాయి. ఉత్తర భారతావనిలో కొండ ప్రాంతాలు, వాటిని ఆనుకొన్న మైదానాలతో 17 రాష్ట్రాలలో 'ప్రధానమైన శీతల గాలుల జోన్' విస్తరించి ఉంది. దాదాపు 90.90 కోట్ల జనాభా ఈ జోన్‌లోనే జీవిస్తోంది. వీరిని బాధిస్తున్న శీతల గాలులపై ఎక్కడికక్కడ యాక్షన్ ప్లాన్లు సిద్ధం చేసుకొనేందుకు 'జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ' (ఎన్‌డీఎంఏ) ఈ ఏప్రిల్‌లో మార్గదర్శకాలను విడుదల చేసింది. వాటిని ఎవరు, ఎంత వరకు ఆచరణలో పెట్టారో ఇప్పటికిప్పుడు చెప్పడం కష్టమే. కనిష్ఠ ఉష్ణోగ్రత మైదాన ప్రాంతాల్లో 10 డిగ్రీల కన్నా తగ్గినా, పర్వత ప్రాంతాల్లో సున్నా డిగ్రీల కన్నా తగ్గినా అది 'శీతల గాలి' పరిస్థితి అని భారతీయ వాతావరణ శాఖ లెక్క. మరోలా చెప్పాలంటే, సాధారణ ఉష్ణోగ్రత కన్నా 4.5 నుంచి 6.4 డిగ్రీలు తగ్గితే కోల్డ్ వేవ్. 6.4 డిగ్రీలకు మించి తగ్గితే, తీవ్రమైన కోల్డ్ వేవ్. దేశంలో అనేక చోట్ల ఇప్పుడీ పరిస్థితే ఉంది. తలదాచుకొనే గూడు, ఒంటి నిండా వస్త్రాలు లేని అధిక శాతం మందికి జీవన్మరణ సమస్యగా పరిణమించింది. అనారోగ్య సమస్యలతో ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక ఎయిమ్స్ వైద్య సంస్థలో వైద్యం కోసం వచ్చిన రోగులు, వారి కుటుంబాలు పడకలు ఖాళీ లేక, చలిలో రోడ్డు మీద తాత్కాలిక గుడారాలు వేసుకొని, కాలక్షేపం చేస్తున్న దయనీయ దృశ్యాలు జాతీయ మీడియాలో వెల్లువెత్తుతున్నాయి. కొన్నేళ్ళుగా ప్రతి ఏటా దర్శనమిస్తున్న ఈ దృశ్యాలు ఈసారీ షరా మామూలు కావడం విషాదం. ప్రభుత్వాలు, పాలకుల పాత్ర ఇక్కడే కీలకం. తలదాచుకొనేందుకు నీడ లేని నిర్భాగ్యులను ఎముకలు కొరికే చలికి వదిలేయడం ఏ రకంగా చూసినా ధర్మం కాదు. నిజానికి, నిరాశ్రయులకు దేశంలో మరే నగరంలోనూ లేనన్ని షెల్టర్లున్నది దేశ రాజధానిలోనే! ఈసారి కూడా నిరాశ్రయులను చలి కోరల నుంచి కాపాడేందుకు ఢిల్లీలోని కేజ్రీవాల్ సర్కార్ నవంబర్‌లోనే యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించింది. మొన్న నవంబర్ 7 నుంచి వచ్చే మార్చి 15 వరకు ఆ ప్లాన్‌ను అమలులో పెడతామంది. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న 206 షెల్టర్లలో 7092 మందికి ఆశ్రయమిచ్చే అవకాశం ఉంది. కొత్తగా మరో 2 వేల మందికి, 250 తాత్కాలిక నివాసాలను ఏర్పాటు చేయాలని ఢిల్లీ సర్కార్ సంకల్పించింది. చాపలు, దుప్పట్లు, లాకర్లు, కాలకృత్యాలకు వసతులు అన్నీ కల్పిస్తామన్నారు. అయితే, క్షేత్రస్థాయిలో అనేక లోటుపాట్లున్నట్టు జాతీయ మానవ హక్కుల సంఘం సహా అనేక ఎన్జీఓల పరిశీలనలో వెల్లడైంది. నిరాశ్రయుల సంఖ్యకు తగ్గట్టు షెల్టర్లు లేవు. ఉన్నవి కూడా దయనీయావస్థలో ఉన్నాయి. అవసరార్థులకు సమీప షెల్టర్ల సమాచారం చెప్పే పరిస్థితి లేదు. తెలిసి వెళ్ళినా, రాత్రి 8 గంటల వేళకే జనంతో నిండిపోతున్నాయి. చాలామందికి జాగా లేని దుఃస్థితి. దాదాపుగా దేశంలోని ప్రతి నగరంలోనూ నిర్భాగ్యులకు ఎదురవుతున్నది ఇలాంటి నిర్లక్ష్యమే! అసలు ఇలాంటి అభాగ్యులకు నిలువ నీడ కల్పించడానికి 'జాతీయ పట్టణప్రాంత జీవనోపాధి ప్రణాళిక పట్టణప్రాంత నిరాశ్రయులకు ఆవాసం' పేరిట ఓ జాతీయ ప్రణాళిక ఉంది. సుప్రీమ్ కోర్టు మార్గదర్శకాల ప్రకారమైతే, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిరాశ్రయుల కోసం గౌరవప్రదమైన, శాశ్వత షెల్టర్లను నిర్మించడం చట్టప్రకారం విధాయకం. కానీ, స్థానిక, రాష్ట్ర సర్కార్లు ఏ మేరకు చొరవ చూపుతున్నాయి? ఇప్పటికైనా ఢిల్లీ నుంచి గల్లీ దాకా ప్రభుత్వాలు కాగితంపై ఉన్న కేంద్రీయ విధానాన్నీ, కోర్టు మార్గదర్శకాలనూ తు.చ. తప్పక కార్యాచరణలో పెట్టాలి. అప్పుడే ఈ చలి పులి పంజా విసురు నుంచి నిర్భాగ్యులు తప్పించుకోగలుగుతారు.

# అమెరికాలో ద్రవ్యోల్బణం - ఇండియాలో ఆర్థిక వృద్ధి




మన ప్రభుత్వానికి ఇష్టం ఉన్నా, లేకున్నా, ఈ నయా ఉదారవాద విధానాలను కొనసాగించుతూ వున్నంత కాలం, అమెరికాలో వడ్డీ రేట్లు పెరిగితే ఇక్కడ కూడా పెంచాల్సిందే. ఆ విధంగా పెంచడాన్ని ఎంత కాలంపాటు వాయిదా వేస్తావో అంత కాలమూ విదేశీ పెట్టుబడులు మన దేశాన్ని వదిలి తిరిగి వెనక్కి ప్రవహిస్తూనే వుంటాయి. రూపాయి విలువ పడిపోతూనే వుంటుంది. ద్రవ్యోల్బణం పెరుగుతూనే వుంటుంది. అందుచేత మన ఆర్థిక వృద్ధి బ్రహ్మాండం అని ఆర్థిక మంత్రి ప్రదర్శిస్తున్న డాబు నిరాధారమైనది. మొదటి కారణం: ప్రజల కొనుగోలుశక్తి కొరవడినందున వారి వినిమయం తగ్గిపోతోంది. రెండవది: అమెరికాలో తలెత్తిన ద్రవ్యోల్బణం కారణంగా మన ఆర్థిక వ్యవస్థపై వచ్చే బాహ్య ఒత్తిడులు మన ద్రవ్య విధానాన్ని మరిన్ని ఆంక్షలపాలు చేస్తాయి. కరోనా అనంతర కాలంలో భారతదేశంలో ఆర్థిక వ్యవస్థ బలంగా కోలుకుంటోందన్న బూటకపు ప్రకటన దేశ ఆర్థిక మంత్రి డిసెంబరు 11న చేశారు. అదేరోజు వార్తాపత్రికలు అమెరికాలో ద్రవ్యోల్బణం వేగం పుంజుకుంటోందన్న వార్తను కూడా ప్రచురించాయి. 2020 నవంబరుతో పోల్చితే 2021 నవంబరు నాటికి ద్రవ్యోల్బణం రేటు 6.8 శాతం పెరిగిందని ఆ వార్త తెలియజేసింది. అమెరికాలో గత నలభై ఏళ్ళలో ద్రవ్యోల్బణం ఎప్పుడూ ఇంత ఎక్కువగా పెరిగింది లేదు. అక్కడ 1980 తర్వాత ఎప్పుడూ పెరగనంత ఎక్కువగా ఒక్క నవంబరు 2021 లోనే 58 శాతం మేరకు పెట్రోలు ధర పెరిగింది. కాని ఇదేమీ పట్టించుకోకుండా మన ఆర్థిక మంత్రి మన ఆర్థిక వృద్ధి గురించి ఆనందంగా గొప్పలు చెప్పుకుంటున్నారు. నయా ఉదారవాద వ్యవస్థ ఉచ్చులో మన ఆర్థిక వ్యవస్థ చిక్కుకుని ఉన్నంతకాలం మన ఆర్థిక వృద్ధి పురోగమించే అవకాశాలకు ఈ పరిస్థితి వలన ముప్పు తప్పదన్న సంగతి గుర్తించినట్టులేదు. అమెరికాలో కరోనా కాలంలో ఏకంగా 2 కోట్ల 10 లక్షల మంది తమ ఉద్యోగాలను కోల్పోయారు. వారిలో అత్యధికులకు ఇంకా ఉద్యోగాలు తిరిగి రాలేదు. ఆ భారీ నిరుద్యోగం దెబ్బ నుండి అమెరికా ఇంకా కోలుకోని పరిస్థితిలో ఇంత ఎక్కువగా ద్రవ్యోల్బణం ఉండడం పైకి వింతగానే కనిపిస్తుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరిగిపోయి దానిని అందుకునేంతగా ఉత్పత్తి లేనందున సరుకుల ధరలు పెరిగి దాని ఫలితంగా వచ్చిన ద్రవ్యోల్బణం కాదిది. సరుకుల సరఫరాలో ఏర్పడిన తక్షణ చిక్కుముడులకు తోడు స్పెక్యులేషన్ పెరగడం, కృత్రిమంగా ధరలను పెంచడం వలన వచ్చింది. ఈ చిక్కుముడుల నుండి బైటపడడానికి కొంతకాలం పట్టవచ్చు. అందుచేత ఈ ద్రవ్యోల్బణం 2022 నడిమి దాకా కొనసాగే అవకాశాలున్నాయి. ఐతే దాని ప్రభావం మనదేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. ఇప్పటికే మన దేశ ప్రజల వినిమయ స్థాయి పడిపోయినందువలన ఆర్థిక వృద్ధి తక్కువ స్థాయిలో కొనసాగుతోంది. దానికి అమెరికన్ ద్రవ్యోల్బణం తాలూకు ప్రభావం తోడై మన వృద్ధి వేగాన్ని మరింత దెబ్బ తీసే ప్రమాదం ఉంది. అమెరికన్ ఫెడరల్ రిజర్వు బోర్డు (మన దేశంలో రిజర్వుబ్యాంకు వంటిది) మార్కెట్ లో నగదు లభ్యతను మరింత సరళతరం చేసే దిశగా వ్యవహరిస్తోంది. అందుకుగాను మార్కెట్‌కు బాండ్లను అమ్మి ధనాన్ని సేకరిస్తోంది. ఆ నగదును మార్కెట్‌లోకి (ఉద్దీపన పథకాల రూపంలో) పంపుతోంది. దానికి తోడు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలపై వడ్డీ రేట్లను అతి తక్కువ స్థాయిలో, దాదాపు సున్నా వడ్డీకి అతి సమీపంగా, కొనసాగిస్తోంది. ఇప్పుడు వచ్చిన ద్రవ్యోల్బణం కారణంగా ఈ విధానాన్ని అనుకున్నంత కాలంపాటు కొనసాగించలేకపోవచ్చు. బాండ్ల కొనుగోలును తగ్గించుకుంటూ, ఇంకోవైపు రుణాలపై వడ్డీ రేట్లను కూడా పెంచక తప్పదు. ఇంతవరకూ అమెరికాలో వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నందువలన తమ పెట్టుబడులపై ఎక్కువ వడ్డీ లభించే దేశాలకు అమెరికా నుండి పెట్టుబడి తరలిపోతోంది. మన దేశానికి కూడా ఆ కారణంగానే విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి. అమెరికా తో పోల్చితే ఇక్కడ వడ్డీ రేట్లు ఎక్కువ. ఇలా వస్తున్న విదేశీ పెట్టుబడులతో మన విదేశీ మారక నిల్వలు పెరిగాయి. విదేశీ వ్యాపారంలో ఏర్పడే లోటును చెల్లించడానికి ఈ నిల్వలు తోడ్పడుతున్నాయి. వాస్తవంగా ఆ చెల్లింపులు పోగా, ఇంకా మన విదేశీ మారకపు నిల్వలు పెరుగుతూనే వున్నాయి. ధరలు పెరిగితే వాటిని అదుపు చేయడానికి ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం అనేది సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో సాధారణంగా చేపట్టకూడని చర్యగా పరిగణిస్తారు. అదే విధంగా సరుకుల సరఫరాను పెంచి తద్వారా ధరలను తగ్గించే ప్రయత్నాలను కూడా చేయరు. అందువలన మార్కెట్ శక్తులు (పెట్టుబడిదారీ వర్గం) తమంతట తాము అదుపు చేసేవరకూ ద్రవ్యోల్బణం ఉంటుంది. వడ్డీరేట్ల పెంపు కూడా దానితోపాటు ఉంటుంది. ఈ పరిస్థితిలో భారతదేశం నుండి విదేశీ పెట్టుబడులు వెనక్కి మళ్ళడం అనివార్యం. అలా వెనక్కి పోయి చివరికి మన విదేశీ మారకపు నిల్వలు హరించుకుపోయే ప్రమాదం ఉంది. విదేశీ వ్యాపారంలో చేయవలసిన చెల్లింపులకు కావలసిన విదేశీమారకపు ద్రవ్యంలో లోటు ఏర్పడితే అప్పుడు విదేశీ మారకపు ద్రవ్యాన్ని పొందడానికి ఎక్కువ రేటును చెల్లించాల్సి వస్తుంది. అంటే డాలరుతో పోల్చితే మన రూపాయి విలువ మరింత ఎక్కువగా తగ్గిపోతుంది. పైగా విదేశీ నిల్వలు తగ్గిపోతున్నాయనగానే విదేశీ మారకపు వ్యాపారంలో మన రూపాయి విలువ మరింత పడిపోతుంది. మరో విధంగా చెప్పాలంటే అమెరికాలో వడ్డీ రేట్లు పెరిగితే ఇండియాలో రూపాయి విలువ పడిపోతుంది. ఆ విధంగా రూపాయి విలువ పడిపోయిన ప్రతీసారీ, మనం విదేశాలనుండి దిగుమతి చేసుకునే సరుకుల రేట్లు పెరుగుతాయి. అన్నింటికన్నా మనం దిగుమతి చేసుకునే చమురు ఉత్పత్తుల రేట్లు మరీ పెరుగుతాయి. వాటి ధరలు పెరగ్గానే ఇక్కడ దాని ప్రభావం వలన మన నిత్యావసర సరుకుల రేట్లు పెరిగిపోతాయి. దానివలన మన ద్రవ్యోల్బణం పైకి ఎగబాకుతుంది. ఆ విధంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాల నుండి మనవంటి మూడో ప్రపంచ దేశాలకు ద్రవ్యోల్బణం తరలివస్తుంది. గతంలో ఒక దేశం నుండి ఇంకొక దేశానికి పెట్టుబడులు రావాలన్నా, పోవాలన్నా ఆ రాకపోకలపై ఆంక్షలు ఉండేవి. నయా ఉదారవాద శకంలో అటువంటి ఆంక్షలేవీ లేవు. అందుచేత ఇప్పుడు చాలా వేగంగా మనదేశంనుండి విదేశీ పెట్టుబడులు వెనక్కి తరలిపోతాయి. వాస్తవానికి అమెరికాలో తలెత్తిన ద్రవ్యోల్బణపు ప్రభావం మన దేశంమీద పడనుంది అన్న అంచనాకు రావడంతోటే, ఇంకా పెట్టుబడులు ఇక్కడి నుండి తరలడం మొదలవక మునుపే, విదేశీ చెల్లింపులలో లోటు ఏర్పడనుంది అన్న ముందస్తు అంచనాతో అప్పుడే రూపాయి విలువలో 16 పైసల మేరకు తగ్గిపోయింది. నవంబరు నెలలో అమెరికాలో సంభవించిన ద్రవ్యోల్బణం గురించిన వార్త రాగానే జరిగిన ఈ తరుగుదల ఇటీవల కాలంతో పోల్చితే చాలా ఎక్కువ. ఇప్పుడు విదేశీ వ్యాపారంలో వచ్చే లోటును చెల్లించడానికి కావలసిన విదేశీ మారకపు ద్రవ్యాన్ని మన దేశంలోకి ఆకర్షించాలంటే, మన రూపాయి విలువను పడిపోకుండా నిలబెట్టాలంటే, మన దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోయి మన సగటు కొనుగోలుశక్తి పడిపోకుండా ఉండాలంటే, మన అధికారులు మన దేశంలో వడ్డీ రేట్లను కూడా పెంచాల్సిందే. నయా ఉదారవాద విధానాల చట్రంలో మనం ఎంచుకోగలిగిన దారి ఇదొక్కటే. అలా వడ్డీ రేట్లు పెంచితే ఇక కోవిడ్ దెబ్బనుండి మన ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం అనేది మరింత కష్టం అవుతుంది. మన ప్రభుత్వానికి ఇష్టం ఉన్నా, లేకున్నా, ఈ నయా ఉదారవాద విధానాలను కొనసాగించుతూ వున్నంత కాలం, అమెరికాలో వడ్డీ రేట్లు పెరిగితే ఇక్కడ కూడా పెంచాల్సిందే. ఆ విధంగా పెంచడాన్ని ఎంతకాలంపాటు వాయిదా వేస్తావో అంతకాలమూ విదేశీ పెట్టుబడులు మన దేశాన్ని వదిలి తిరిగి వెనక్కి ప్రవహిస్తూనే వుంటాయి. రూపాయి విలువ పడిపోతూనే వుంటుంది. ద్రవ్యోల్బణం పెరుగుతూనే వుంటుంది. అందుచేత మన ఆర్థిక వృద్ధి బ్రహ్మాండం అని ఆర్థిక మంత్రి ప్రదర్శిస్తున్న డాబు నిరాధారమైనది. మొదటి కారణం: ప్రజల కొనుగోలుశక్తి కొరవడినందున వారి వినిమయం తగ్గిపోతోంది. రెండవది: అమెరికాలో తలెత్తిన ద్రవ్యోల్బణం కారణంగా మన ఆర్థిక వ్యవస్థపై వచ్చే బాహ్య ఒత్తిడులు మన ద్రవ్య విధానాన్ని మరిన్ని ఆంక్షలపాలు చేస్తాయి. ఒక నయా ఉదారవాద ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఏవిధంగా పని చేస్తుందో ప్రస్తుత పరిస్థితి మన ముందు స్పష్టంగా చూపిస్తోంది. నయా ఉదారవాద విధానాలకు పూర్వం ఉన్న వ్యవస్థలో, అంటే ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ అమలు అవుతూవచ్చిన కాలంలో, అమెరికాలో ఏర్పడే ద్రవ్యోల్బణం కారణంగా మన దేశ ఆర్థిక వ్యవస్థకు వచ్చే ప్రత్యేకమైన ఇబ్బంది ఏదీ ఉండేది కాదు. మహా అయితే, అమెరికాలో ధరలు పెరిగినందువలన, మన దేశం నుండి అక్కడికి ఎగుమతి చేసే సరుకులమీద పరిమితులు ఆ దేశం విధించి వుండేది. దానివలన వచ్చే ఇబ్బందులను తట్టుకోడానికి మన దేశం బైట నుండి చేసుకునే దిగుమతులపై కొన్ని పరిమితులను అదనంగా విధించివుండేది. అటు ఎగుమతులు తగ్గినమేరకు ఇటు దిగుమతులు కూడా తగ్గివుండేవి. ఈ తగ్గుదల కారణంగా తగ్గిపోయే ఆర్థిక కార్యకలాపాలను భర్తీ చేయడానికి ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచి వుండేది. ప్రభుత్వ నియంత్రణ ఉన్న ఆర్థిక వ్యవస్థలో ప్రతీ ప్రభుత్వమూ తన ఆర్థిక వ్యవస్థను బాహ్య ఒత్తిడుల నుండి కాపాడుకోగలిగిన శక్తి కలిగివుండేది. సంపన్న దేశాలలో సంభవించే ద్రవ్యోల్బణం నుంచి గాని, మాంద్యం నుంచి గాని తన వ్యవస్థను కాపాడుకుంటూ ఆ దుర్లక్షణాలు తన దేశ తీరాలను తాకకుండా చూసుకోగలిగిన శక్తి మూడవ ప్రపంచ దేశాలకు ఉండేది. కాని, నయా ఉదారవాద వ్యవస్థలో ద్రవ్య పెట్టుబడి దేశాల ఎల్లలను దాటి యథేచ్ఛగా రాకపోకలను సాగించగలుగుతుంది. దిగుమతులపై ఆంక్షలను విధించడాన్ని నయా ఉదారవాదం ఒప్పుకోదు. కన్నెర్ర చేస్తుంది. ఆ కారణంగా ప్రతీ దేశమూ అంతకుముందున్న ఆర్థిక స్వయం ప్రతిపత్తిని, తన ఆర్థిక వ్యవస్థను విదేశీ ప్రభావాలనుండి కాపాడుకునే శక్తిని కోల్పోతుంది. సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో సంభవించే ప్రతీ మార్పూ మూడవ ప్రపంచ దేశాలపై బలమైన ప్రభావాన్ని కలిగిస్తుంది. దాని వలన ఆ యా ప్రభుత్వాలకు ఇష్టం ఉన్నా, లేకున్నా, అనివార్యంగా కొన్ని విధానపరమైన నిర్ణయాలను అవి తీసుకోవలసి వస్తుంది. ఒత్తిడి చాలా అసాధారణమైన వేగంతో కలుగుతుంది. ద్రవ్య పెట్టుబడి స్వేచ్ఛగా సంచరించగలడం, దానితోబాటు వస్తువులు, సేవలు కూడా దేశాల ఎల్లలను అధిగమించి సంచరించగలడం వలన ద్రవ్యోల్బణం, మాంద్యం వంటి దుర్లక్షణాలు కూడా వాటితోబాటు చాలా వేగంగా వ్యాపిస్తాయి. అందుచేత ఇండియా వంటి దేశాలలో ఇక్కడ అంతర్గతంగా ఉన్న కారణాల వల్లనే గాక, అమెరికా వంటి సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో జరిగే పరిణామాల వలన కూడా నిరుద్యోగం అదనంగా మరింతగా పెరుగుతుంది. నయా ఉదారవాద విధానాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించే మోడీ ప్రభుత్వం భారతదేశ ప్రజలను రానున్న కాలంలో మరిన్ని కష్టాల లోకి నెట్టబోతున్నది.

## పరిపక్వత

దేనికైనా సమయం రావాలి
మొగ్గలు ముచ్చటైన పూలవ్వడానికైనా
కాయ - పండి రాలడానికైనా ...
నల్ల మబ్బు వర్షించాలి
నదీనదాలు ప్రవహించాలి
అంతటా అన్నం పండి , అందరికీ ఆకలి
తీరే
అద్భుత లోకం అవనీ స్థలిపై
ఉదయించడానికి సమయం రావాలి !
కొన్ని సమయాలు
మనిషి బతుకుని విధ్వంసం చేస్తాయి
చిట్లిపోయిన విత్తనంలోనుంచి
మొక్క పుట్టినట్లు
సారా పురుగు సోకి శరీరం శిథిలమయ్యే
మానవ వృక్షం తాజాగా తిరిగి మళ్లీ
పచ్చదనం వెదజల్లాలి.. ఎలా ?
ఏ సత్యాన్వేషకుని చేతుల్లోని
సుకార్యాన్నైనా
సుక్రియనైనాజి
ముందుగా ఆ మనిషే కాపాడుకోవాలి
దురలవాట్ల దుర్వాసనా దుష్టుల
సాంగత్యమూ
కడు దూరమైపోవాలి చెడు దగ్ధమవ్వాలి
సజ్జనుడైన మనిషిగా ప్రకాశించాలి
సమయం రావాలి దేనికైనా
మత్తుమందు నుంచి మంది విముక్తి
కావడానికైనా
హృదయమిచ్చిన మనిషికి
ప్రాణమివ్వడానికైనా
నిజం -అగ్ని శిఖై అది శాఖోపశాఖలై
విశాల ప్రపంచంలోకి విస్తరించడానికైనా
సమయం దేనికైనా రావాలి
చూడదగిన దృశ్యాన్ని
దేన్నైనాజి
చూడాల్సిన కోణంలో చూడగలగాలి
కళ్లు తెరుచుకోవాలి ..లి

## మనిషి కనిపిస్తాడు

వాడి గుప్పెట్లో
మట్టితో పాటు గింజల్ని పోసి
చల్లించండి.
చిట్టి పాదాలకు
మట్టి స్పర్శను చూపి
లేత చూపుకు మొలక గుర్తుల్ని
పరిచయం చేయండి.
నేల ఒడిలో వదిలిపెట్టండి.
మొక్కలతో కబుర్లు చెప్పుకుంటూ
మురిసిపోనీయండి.
పచ్చని అందాల మధ్య
కేరింతలు పారనీయండి.
పూల మధ్యలో
నవ్వులను ఏరుకోనీయండి.
మొగ్గలను ముద్దుపెట్టుకోనీయండి
పూతలను తాకనీయండి.
కాయలపై కోరికను తీర్చుకోనీయండి



చురుకుతనంపై కరుకుతనం
చూపకండి.
రోజూ కొంత సమయాన్ని
ఖర్చు చేసుకోనీయండి.
విస్తృతంగా ఎగరనీయండి.
విశాలంగా విహరించనీయండి.
నేల ఆనందిస్తుంది.
పచ్చిక పులకిస్తుంది.
మనసు వికసిస్తుంది.
మనిషి కనిపిస్తాడు.
..ఆ

# అశేష జనవాహిని నడుమ ఘనంగా జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు





నరసరావుపేట. ప్రజాపాలన : రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 49 జన్మదినం సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 60 అడుగుల రోడ్డులోని పార్టీ కార్యాలయంలో భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అశేష జనవాహిని సమక్షంలో కేక్ కట్ చేశారు. వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ లు పంపిణీ చేశారు. అనంతరం బాపనయ్య నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి, కేక్ కట్ చేశారు.పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని ప్రసూతి విభాగంలో పండ్లు పంపిణీ చేశారు. బాలుర పాఠశాలలో మొక్కలు నాటిన అనంతరం, కస్తూర్ బా బాలికల పాఠశాలలో దుప్పట్లు పంపిణీ చేశారు.పట్టణంలోని టౌన్ హాల్లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పట్టణంలోని అంధుల పాఠశాలలో కేక్ కట్ చేసి అందులకు అన్నదానం చేశారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. 3,648 కిలో మీటర్ల పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాల్ని చూసిన ముఖ్యమంత్రి వర్యులు నేడు ప్రజల సంతోషం కోసం నిరంతరం పాటు పడుతున్నారు అని ప్రశంసించారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తూ.. నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం జగన్ గారిది అని కొనియాడారు. ఇవాళ రాష్ట్రంలో 2.5 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ.. పాఠశాల విద్యలో ఏపీ నంబర్ వన్ గా నిలిచిందంటే దానికి జగన్ కృషి ఏ కారణం అని అన్నారు.సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి డబ్బులు ఇచ్చిన ఘనత జగన్ కి దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగిన వైసిపి విజయ ఢంకా మోగించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మెట్టపల్లి రమేష్ స్వచ్ఛభారత్ కార్పొరేషన్ డైరెక్టర్ సుజాత పాల్, డైరెక్టర్ చింత కిరణ్ మనోహర్ యాదవ్ గాబ్రియల్ నేలటూరి మురళి కోటిరెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అజాదీ అమృత మహోత్సవ్ ముగింపు వేడుకలు




పోలవరం,ప్రజాపాలన ప్రతినిధి : ఆజాదీ అమృత మహోత్సవ్ వేడుకలు జరుపుకోవడంలో భాగంగా అలహంద గోదావరి రోవర్ ఉత్సవ్‌లో భాగంగా పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.చీఫ్ ఇంజనీర్ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ శ్రీ. బి.సుధాకబాబు, ఎస్ఇ కె.నరసింహామూర్తి ప్రశంసాపత్రాలు, బహుమతులను పంపిణీ చేశారు. ఈఈ . కె .బాలకృష్ణ మూర్తి, ఇతర అధికారులు, ఇతర సిబ్బంది తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.


## దీక్ష శిబిరాన్ని కూలగొట్టిన పోలీసులు: సిపిఎం






కావలి డిశంబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి : ఇళ్ల పట్టలకోసం రిలే నిరాహారదీక్షలు చేస్తున్న పేదలకు చెందిన దీక్షా శిబిరాన్ని రెండవ పట్టణ పోలీసులు కూలగొట్టారని సిపిఎం జిల్లా కమీటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య తెలిపారు. మంగళవారం స్థానిక "జర్నలిస్ట్ క్లబ్ "లో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గత 30ఏళ్లుగా పేదలు నివసిస్తున్న స్థలాలకు ఉచితంగా పట్టాలివ్వాలని పేదల ఇళ్ల పట్టాల సాధన కమిటీ "ఆధ్వర్యంలో ఎంతో కాలంగా పోరాడుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 225జి. ఓ. ను తెచ్చి పేదలకు పట్టాలిచ్చి, వాటిని రిజిస్టర్ చేయిస్తామని ప్రకటించారని తెలిపారు. అందుకు ఆశపడ్డ పేదలు గత 7నెలలుగా ఆర్. డి. ఓ. కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. 3దఫాలుగా ఆర్ డి ఓ. వద్దకు పొతే న్యాయం చేస్తామని హామీ లైతే ఇచ్చారు గాని, స్పందించలేదన్నారు. అందుకు విసిగిపోయిన పేదలు తమకు న్యాయం చేయాలని కోరుతూ, రిలే నిరాహార దీక్షలకు దిగారన్నారు. ప్రశాంతంగా దీక్షలు చేస్తున్న పేదల దీక్షా శిబిరాన్ని కూలాగొట్టడాన్ని సిపిఎం గా ఖండిస్తున్నా మన్నారు. ఓ.టి.యస్. పథకాన్ని ప్రవేశపెట్టి, ఎప్పుడో ఇందిరమ్మ హయంలో కట్టించిన పక్కా ఇళ్లకు కూడా రిజిస్టర్ చేస్తామని మోసపు మాటలు చెప్పి, పేదల నుండి రూ.15 నుండి 20వేలదాకా కట్టించుకుంటున్నారని ఆరోపించారు. తాను గెలిస్తే పేదల కిచ్చిన ఇళ్లపట్టాలను ఉచితంగా ఇస్తామని చెప్పి, ఆలా చేయక పోగా, పేదల ఇల్లాస్థలాల కు డబ్బులు కట్టించుకుని, మోసం చేస్తున్నారని, విమర్శించారు. ఇలా పేదల దీక్షా శిబిరాన్ని కులగొట్టించినా, తగ్గేదిలేదని, ఇళ్లపట్టాలు సాధించుకునే వరకు పోరాటం చేస్తున్నామని అయన హెచ్చరించారు. ఈ సమావేసంలో ఇళ్ల పట్టాల సాధన సమితి కన్వీనర్, పి. అమర్, ంమార్,పి.కృష్ణయ్యపి.సుబ్రహ్మణ్యం సి.పి.ఎం నాయకులు మధుసూదన్రావు,సి.ఐ. టి అధ్యక్షులు వై. రవి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 21: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరి కమిటీ సభ్యులు డాక్టర్ దుట్టా రామచంద్రరావు ఆధ్వర్యంలో బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్లోని సీతామహాలక్ష్మీ నర్సింగ్ హోమ్ నందు ఘనంగా నిర్వహించారు ముందుగా స్వర్గీయ వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి కేక్ కటింగ్ చేశారు అనంతరం హాస్పిటల్లోని రోగులకు రొట్టెలు పళ్ళు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బాపులపాడు సర్పంచ్ సరిపల్లి కమలాభాయి, జడ్పీటీసీ సభ్యురాలు కోమరవల్లి గంగభవాని, ఉప సర్పంచ్ దుట్టా శివనరాయణ, నియోజకవర్గ పోలింగ్ బూత్స్ కన్వీనర్ చిన్నాలా లక్ష్మీనారాయణ, మండల యువజన విభాగం అధ్యక్షుడు కర్రా ప్రసాద్ పాల్, కడవకోల్లు రాజేష్ వార్డు సభ్యులు కడవకోల్లు నాగరాజు, మత్తి శంకర్ , తాడిశెట్టి శ్రీను, కంచర్ల సత్యనారాయణ, దుట్టా గణపతి, కోమరవల్లి కిరణ్ మూర్తి, మాగంటి ప్రసాద్, వేగేరెడ్డి సూర్యనారాయణ, నూకల బాలాజీ కాండ్రు జయరాజు, అన్నం సత్యనారాయణ, యనమదల సాంబశివరావు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం సందర్భంగా గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ చెరుకువాడ



తణుకు ప్రజాపాలన ప్రతినిధి :ఈ సందర్భంగా మాట్లాడిన గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథరాజు, గృహనిర్మాణ శాఖ మంత్రి మాట్లాడుతూ ఈ రోజు ఆంధ్ర రాష్ట్రానికి ఎంతో సుదినం. మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ జగన్ పుట్టినరోజున తణుకులో ఈ పథకం ప్రారంభించడం మన అదృష్టం. మన సీఎం ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో ఎంతోమంది అక్కచెల్లెమ్మలు తమ ఇళ్ళ డాక్యుమెంట్లు లేవని, రికార్డులు లేవని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన ముఖ్యమంత్రి అవగానే 32 లక్షల మందికి ఇళ్ళ స్థలాలు ఇచ్చారు. మన ఏరియాలో ఎకరం కోటి నుంచి రెండు కోట్లు ఉంటే రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టి భూసేకరణ చేశారు. అందులో 25 శాతం డబ్బు మన జిల్లాకు ఇచ్చారు. రూ. 4 లక్షల కోట్ల సంపదను పేద ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది. సంపూర్ణ గృహ హక్కు పథకం క్రింద 52 లక్షల మందికి డాక్యుమెంట్లు ఇవ్వడంపై సరాసరి రూ. 8 లక్షల నుంచి రూ.10 లక్షలు అనుకున్నా మరో రూ. 4 లక్షల కోట్ల సంపద ఇస్తున్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో నేను ఎమ్మెల్యేగా చేశాను. నాడు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇళ్ళు కట్టించారు. మీరు మరో రెండు అడుగులు ముందుకేసి ఒకేసారి 32 లక్షల మందికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడమే కాక ఇల్లు కట్టిస్తున్నారు. సుమారు రూ. 30 లక్షల నుంచి రూ. 40 లక్షల విలువైన ఇంటి డాక్యుమెంట్స్ నామమాత్రపు రుసుముకే ఇవ్వడం భారతదేశ చరిత్రలో చూడలేదు. మా జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభించినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు. మీకు ఆ భగవంతుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలను ఇవ్వాలని, దేశంలోనే మోడల్ సీఎంగా మీరు ఉండి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతారని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అన్నారు.

# ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృదే సీఎం జగన్ లక్ష్యం

### ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి



ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం – ప్రజాపాలన) : ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృదే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి పేర్కొన్నారు.మండలంలోని ఖాజీపాలెంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని మంగళవారం కోన రఘుపతి ప్రారంభించారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన కేకు కోన రఘుపతి కట్ చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పారదర్శక పాలనందిచేందుకే సిఎం జగన్ గ్రామ సచివాలయం – వాలంటరీ వ్యవస్థలను రూపొందించారన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అన్ని రకాల మెరుగైన సేవలను ప్రభుత్వం అందిస్తుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు ప్రతిఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.గ్రామ సచివాలయ సిబ్బంది – వాలంటీర్లు కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని వారికి సూచించారు. అనంతరం ఓటీఎస్ లబ్ధిదారులకు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు షేక్ బాజీ, ఉపాధ్యక్షులు రామరాజు, బాపట్ల ఏఎంసీ చైర్మన్ కృష్ణ మూర్తి, ఏఎంసి ఉపాధ్యక్షులు లీలా శ్రీనివాస్ రెడ్డి, కర్లపాలెం, బాపట్ల మండల ఎంపీపీ లు, గ్రామ సర్పంచ్ కుంట అనూష ప్రసన్న, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహమ్మద్ హుస్సేన్, మండల జెడ్ పి టి సి గోవా తోటి సురేఖ విజయ్, మాజీ జెడ్పిటిసి నారపరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మండే విజయ్ కుమార్, అధికారులు, తదితర నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సిఎం జగన్ జన్మ దిన వేడుకులు



ప్రజాపాలన ప్రతినిధి విజయవాడ: స్థానిక పియన్ బస్ స్టేషన్ ఆవరణలో వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రజా రవాణా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ ఉద్యోగుల దైవం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసి కృష్ణా జిల్లా రీజియన్ వైస్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించారని మీ అందరి సహాయ సహకారం తో ఆర్టీసీ నీ అభివృద్ధి పథంలో నడిపించి సిఎం జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు చెల్లించాలని కోరారు. గతంలో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులకు ఉద్యోగులకు ఏ విధమైన జీతభత్యాలు సౌకర్యాలు ఇచ్చిందో మనందరికీ తెలుసు జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆర్టీసీ కార్మికులను ఉద్యోగులను తమ సొంత బిడ్డ లాగా అర్థం చేసుకొని ప్రభుత్వంలో విలీనం చేయటం మనందరి అదృష్టంగా భావించాలి అన్నారు రీజినల్ మేనేజర్ ఎం వై దానం మాట్లాడుతూ ప్రభుత్వం తమ ప్రజా రవాణా శాఖకు ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపు ఇచ్చింది దానికి ప్రతిఫలంగా సంస్థను లాభాల బాటలో నడిపించి రుణం తీర్చుకోవాలని ఆయన కోరారు. ఇంకా జోనల్ సెక్రటరీ షేక్ హబీబుల్లా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దేవరాజులు, శ్రీనివాస్ రావు మరియు అధికారులు శేషగిరి రావు, నీలిమ లు పాల్గొని ప్రసంగించారు. సుబ్బారావు ఈ కార్యక్రమాన్ని నడిపిస్తూ అతిథులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైవి రత్నం,పూర్ణచంద్రరావు జయరావు, కె కె రావు, పేతురు లు పాల్గొన్నారు అనంతరం పద్మావతి చేతుల మీదుగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు..



## ఆర్యవైశ్యులపై వైసీపీ నాయకులు దాడులకు పాల్పడటం సిగ్గుచేటు:-

నరసరావుపేట. ప్రజాపాలన :ఒంగోలుకి చెందిన సుబ్బారావు గుప్తాపై వైసీపీ నాయకుడు సుభానీ హోటల్ లో బంధించి దాడికి పాల్పడటం సిగ్గుచేటని నవతరం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ ఇన్ ఛార్జ్ డా.గోదా రమేష్ కుమార్ అన్నారు.మంగళవారం రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులపై వైసీపీ నేతల దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని గతంలో చిలకలూరిపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావుపై జరిగిన దాడిని ప్రజలు మర్చిపోకముందే ఒంగోలులో సుబ్బారావు గుప్తా పై వైసీపీ నేత సుభానీ అత్యంత దారుణంగా గదిలో బందించి దాడిచేయడం అనంతరం బెదిరించడం సిగ్గుచేటని వైసీపీ నేతల దాడులలో బలవుతున్న ఆర్యవైశ్యులు వైసీపీతో తెగదెంపులు చేసుకోవాలని సూచించారు.ఈ మధ్య కాలంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి,మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య అంతిమ యాత్రకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హాజరుకాకుండా మంత్రులను పంపించడం ఆర్యవైశ్యులపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఉన్న సవతితల్లి ప్రేమ అందరికీ అర్థమౌతుందని ఒకరోజు దాడిచేసి మరుసటి రోజు ఆర్యవైశ్యులకు క్షమాపణలు చెప్పడం సిగ్గుచేటని ఆర్యవైశ్యులను అడుగడుగునా అవమానిస్తున్న వైసీపీ కి ఆర్యవైశ్యులు రాజీనామా చేయాలని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని రమేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గోదా వజ్రబాబు,గోదా సందీప్ కుమార్,సల్లూరి సాగర్ పాల్గొన్నారు.

## జగనన్న పుట్టిన రోజు సందర్భంగా 30వేల మొక్కలు నాటుతున్నాం: ఎమ్మెల్యే విడదల రజిని



చిలకలూరిపేట:( ప్రజా పాలన ప్రతినిధి)వాతావరణ సమతుల్యతను, పక్రృతిని కాపాడేది మొక్కలేనని చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం చిలకలూరిపేట పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రోడ్ల వెంట విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పుట్టిన రోజు సందర్భంగా వారం రోజుల పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతోపాటు పట్టణంలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 30వేలకుపైగా మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న వాయు కాలుష్యం నుంచి మానవాళిని కాపాడేది పచ్చని చెట్లేనని ఆమె అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేశారు.10 వ వార్డుల్లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కళామందిర్,విశ్వనాథ్ హాల్ దగ్గర, కళ్యాణి హోటల్ దగ్గర, అడ్డ రోడ్డు సెంటర్ దగ్గర అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు



భీమవరం, డిసెంబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయన జన్మదిన వేడుకలను శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయం వద్ద వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్డు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ నవరత్నాల పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహ రాజు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోకరాజు, కందికట్ల ఎడ్వర్డ్, షేక్ అన్సారీ, సాలా శ్రీను, పాలపర్తి జోనా, కోడె యుగంధర్, ఎఎంసి వైస్ చైర్ పర్సన్ పాలా లక్ష్మికుమారి, నాగన్న బాబు, పేరిచర్ల సత్యనారాయణరాజు, ఆకుల సుబ్బలక్ష్మి, పాలవెల్లి మంగ, అల్లూరి నాగవల్లి, వేండ్ర విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి.. సంక్షేమం ముఖ్యమంత్రి కి రెండు కళ్ళు

నడిపేన శ్రీనివాసరావు, డోల మన్మధ కుమార్



విజయనగరం,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 21:రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి ప్రత్యేక పాలన సాగిస్తున్నారని విజయనగరం మార్కెట్ కమిటీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు డోల మన్మధ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ద్వారపూడి గ్రామంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జయంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గావిజయనగరం మార్కెట్ కమిటీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కుల మతాలకు, ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే ప్రభుత్వ పథకాలు మంజూరు చేసే వారని విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసి అగ్ర స్థానం లో నిలిపిన ఏకైన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. మాటల నాయకుడిగా చంద్రబాబు ఉంటే చేతల ముఖ్యమంత్రి గా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పేరు గాంచారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందిస్తున్న ఏకైన ముఖ్యమంత్రి అని కొనియడారు. విజయనగరం నియోజకవర్గము ను ఎం.ఎల్.ఏ.కోలగట్ల వీరభద్ర స్వామి అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. కష్టం అంటే వెంటనే పలికే ఎం.ఎల్.ఏ.కోలగట్ల వీరభద్ర స్వామిని ఆదర్శంగా తీసుకుని పాలనను ప్రతి ఒక్కరూ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నడుపూరి.అప్పలనాయుడు, బూడి. ప్రవీణ్ కుమార్, వెంపడాపు ఈశ్వరరావు, జామి కృష్ణ,బొద్దుల జయరాం, బొద్దుల రాంబాబు, ఆల్తి రవి, కమ్మిండి.రవి, కోరాడ బంగార్రాజు,వేంపడాపు గౌరి నాయుడు,సంమింగి బుజ్జి,, ఆల్తి రమేష్,సిడగం కృష్ణ,సాజుబిల్లి వేణు,ఇజ్జాడ నారాయణ రావు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నందిగామడిసెంబర్21 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ము ఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించారు ,ముందుగా పార్టీ కా ర్యాలయంలోని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు ,అనంతరం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనకు తానే సాటి అ న్నట్లు ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ సమ ర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు ,ఇచ్చిన మాట కు కట్టుబడి వ్యక్తని ,అధికారంలోకి వచ్చిన నాటి నుం చి యావత్ దేశం –రాష్ట్రం చూసేలా పాలన సాగిస్తు న్నారని తెలిపారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజా స మస్యలను కూలంకషంగా తెలుసుకున్న జగన్ మోహ న్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని ,కుల ,మత ,వర్గ, రా జకీయ విభేదాలు చూడకుండా ప్రతి ఒక్కరికీ సమ న్యాయం చేయాలనే సంకల్పంతో పనిచేస్తూ మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు ,ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పనితీరును పార్టీ నాయకులు కార్యకర్తలు పూర్తిస్థా యిలో ప్రజల్లోకి తీసుకు వెళ్లాలనిఅయన సూచించా రు ,పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి ప్రా ధాన్యత లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థా నిక ప్రజా ప్రతినిధులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ,కార్యకర్తలు ,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

## మడక గ్రామంలో జగనన్న జన్మదిన వేడుకలు



పెడన, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా పెడన మండలం మడక గ్రామం అంబేద్కర్ సెంటర్ వద్ద గ్రామ మాజీ సర్పంచ్ కారే నారాయణ రావు మరియు గ్రామంలోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్మోహనరెడ్డి చిత్ర పటానికి ప్రేమాభిషేకం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం మిఠాయి పంచిపెట్టడం జరిగింది.

# సెంట్రల్ లో పండుగలా జననేత జన్మదిన వేడుకలు

**వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైసీపీ శ్రేణులు**

**వాంబే కాలనీలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం**

**ఇచ్చిన మాట మీద నిలబడే నిజమైన నాయకుడు సీఎం జగన్ పాలనలో దూసుకుపోతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి : ఎమ్మెల్యే మల్లాది విష్ణు**





విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు సెంట్రల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే మల్లాది విష్ణు పిలుపుతో నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలోనూ వైసీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంఛార్జిలు విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టారు. మరికొన్ని చోట్ల అనాథలు, పేదలకు అన్నదాన కార్యక్రమాలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్షేమం కోరుతూ ఆలయాల్లో ప్రార్థనలు నిర్వహించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 61 వ డివిజన్ వాంబే కాలనీ హెచ్ బ్లాక్ వద్ద ఎమ్మెల్యే మల్లాది విష్ణు అధ్యక్షతన మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ జె. నివాస్, నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, నగర మునిసిపల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్, సబ్ కలెక్టర్ ప్రవీణ్ చంద్, వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రుహుల్లా, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డితో సహా ఆయా డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి ఆయన మొక్కలు నాటారు. జననేత జన్మదినాన్ని పురస్కరించుకుని ఏటా నియోజకవర్గంలో పెద్దఎత్తున సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మల్లాది విష్ణు పేర్కొన్నారు. గత ఏడాది నిర్వహించిన రక్త దాన కార్యక్రమాలు ఎంతో మంది కరోనా పేషంట్లకు ఉపయోగపడిందన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది నియోజకవర్గంలో 30 వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. కనుక ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వారం రోజుల పాటు కార్యక్రమాన్ని మహా యజ్ఞంలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాక వాటిని పరిరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని పార్టీ శ్రేణులకు గౌరవ శాసనసభ్యులు సూచించారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో నిర్వహించిన ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో మల్లాది విష్ణు పాల్గొని కేక్ కట్ చేశారు, మిఠాయిలు పంచిపెట్టారు.

**రాబోయే మరో 25 ఏళ్లు జగనన్నే సీఎం**

దేశం మొత్తం మెచ్చేలా సుపరిపాలనలో దూసుకుపోతున్న సీఎం జగన్మోహన్ రెడ్డి మరో 25 ఏళ్లు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆయనకు అంతా మంచే జరగాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగాలని కోరుకున్నారు. ఈ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ప్రజల ఆశీస్సులుండాలని వేడుకున్నారు. కార్యక్రమాలలో వైసీపీ కార్పొరేటర్లు ఉమ్మడి రమాదేవి, మోదుగుల తిరుపతమ్మ, అలంపూర్ విజయలక్ష్మి, పెనుమత్స శిరీష, శర్వాణీ మూర్తి, బాలి గోవింద్, కొంగితల లక్ష్మీపతి, జానారెడ్డి, ఉద్ధంటి సునీత, కుక్కల అనిత, బంకా శకుంతలాదేవి, యర్రగొర్ల తిరుపతమ్మ, ఇసరపు దేవి, ఎండీ షాహినా సుల్తానా, కొండాయిగుంట మల్లేశ్వరి, డివిజన్ ఇంఛార్జిలు, వివిధ కార్పొరేషన్ల డైరక్టర్లు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వన్ టైం సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల పంపిణీ: కోన రఘుపతి



బాపట్ల ప్రజాపాలన బ్యూరో :ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా రథం బజార్లోని శ్రీ భావన్నారాయణ స్వామి దేవాలయం వద్ద కేక్ కట్ చేసి లివన్ టైం సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల పంపిణీలి కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి,ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఉపసభపతి కోన రఘపతి మాట్లాడుతు గత ప్రభుత్వలా పాలనలో ఎన్నడూ లేని విధంగా మన ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన ఉందని, ప్రతి పేదవాడి కలను నిజం చేస్తూన్నారు,,వన్ టైమ్ సెటిల్ మెంట్ పథకాని ప్రవేశపెట్టిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దే అని అన్నరు



వన్ టైమ్ సెటిల్ మెంట్ వలన ప్రతి పేదోడు లబ్ది పొందిన స్థలము బ్యాంకు లో వన్ టైమ్ సెటిల్ మెంట్ రిజిస్ట్రేషన్ పత్రాలను కుదవ పెట్టుకొని కొంత ఋణం తీసుకోని వ్యాపారం చేసుకోవచ్చి,గృహ ఋణం పొందవచ్చు, ఏదైనా తీరని కష్టం వచ్చినప్పుడు ప్రభుత్వం ఇచ్చిన ఆస్తిని అమ్ముకోవచ్చు, ప్రాణాపాయ పరిస్థితి నుండి బయటకు రావాచ్చు అని అన్నారు,ఇలా ఆడపిల్లలు చదువు కోసం, ఫీజు రియంబర్స్, అమ్మవడి, ఉచిత పుస్తకాలు, సైకిల్స్, అనేకమంది లబ్ధిదారులు లబ్ది పొందుతున్నారు అని అన్నారు ఈ కార్యక్రమం లో గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు, ఎమ్మార్వో చరణ్ ,మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ తదితర అధికారులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఓటిఎస్ పేద ప్రజలకు ఆర్థిక భరోసా



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) ఆయా సామాజిక వర్గాలకు చెందిన ప్రజలకు సుమారుగా 30 ఏళ్లుగా అనామకంగా, రూపాయి అప్పు పుట్టని, బ్యాంక్ లోను పుట్టని అరకొర అసైన్డ్ స్థలాల్లో ఉన్న ఇండ్లకీ ముఖ్యముగా బడుగు బలహీన వర్గాలైన మాల, మాదిగ,రెల్లి, ఎరుకుల,యానాది, కమ్మరి, కుమ్మరి, మంగలి, చాకలి, యాదవ, ముతరాసి, గౌడ, పద్మాశాలి, కంసాలి మొదలగుగా గల సబ్బండ కులాల ప్రజలకు, మరియు అగ్రకుల నిరుపేదలకీ ఈ పథకం వరం లాంటిదని చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్చార్జి బహుజన సమాజ్ పార్టీ నల్లపు కోటేశ్వర రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రూపాయికి పనికిరాకుండా పోతున్న ఇండ్ల స్థలం నకు రిజిస్ట్రేషన్ చేసి, ప్రభుత్వ భూముల జాబితా (అసైన్డ్), ప్రొహిబిషన్ ల్యాండ్, నుండి తప్పించి యనోఓసిఇచ్చి స్వతంత్ర ప్రైవేట్ పట్టా ఇచ్చే బృహత్తర పథకమని అన్నారు. ఈ పట్టాతో ఎవరివద్దనైనా, ఎప్పుడైనా అత్యవసర పరిస్థితుల్లో కొంత నగదు అప్పుగా పుడుతుంది, బ్యాంకుల నుండి ఎంతో కొంత ఋణము సహాయముగా అందుతుంది. ఇది ప్రభుత్వభూమి, అసైన్డ్ భూమి, నిషేధిత భూమి అనే మాటే ఉండదు. ఆర్థిక భరోసా కలిగించే పథకం అని తెలిపారు. ఇటువంటి పథకం పై అపోహలు సృష్టించి, ప్రజలను తప్పుదోవ పట్టించటానికి ప్రయత్నిస్తున్న నాయకుల మాటలు నమ్మవద్దు. మోసపోవద్దు. గతంలో అధికారంలో ఉండి 22ఏ నిషేధిత భూముల్లో చేర్చిన ఘనత వారిదే. ఇప్పుడు నంగాణాసి మాటలతో వాళ్ళు అధికారంలోకి వస్తే ఊరకనే చేస్తారనే మాట పచ్చి అబద్ధం, మోసం. మంచి కార్యక్రమాల్ని, ప్రజలు ఆనందంతో వుండే పథకాల్ని ప్రోత్సహించాల్సిందేనన్ని అన్నారు. ఈ పథకం పై కొంతమంది కుట్ర పూరితంగా, ద్వేష పూరితంగా కల్పిస్తున్న అపోహల్ని, అబద్ధపు మాటల్ని, మోసపు ప్రయత్నాల్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నల్లపు కోటేశ్వర రావు పేర్కొన్నారు.

## హెడ్కానిస్టేబుల్ అబ్దుల్ సమద్ భాషా మృతి



పొన్నూరు డిసెంబర్21(ప్రజా పాలన ప్రతినిధి) పోలీసు శాఖలో పని చేస్తూ అకాల మరణం పొందిన గుంటూరు ఈ యాడి శ్రీకృష్ణ రమణారెడ్డి పోలీస్ అసోసియేషన్ ఫ్రెండ్స్ తరపున 15000 అతని భార్యకి అందజేశారు సమాద్భాష అంత్యక్రియలు మంగళవారం ఘనంగా జరిగాయి. మత లాంఛనాలతో సమద్ భాష అంత్యక్రియలు ముస్లిం పెద్దలు ఘనంగా నిర్వహించారు. సమద్ భాష చేసిన సేవలు ముస్లిం పెద్దలు కొనియాడారు. ఆయన అంత్యక్రియలు స్థానిక స్మశాన వాటికలో ఖననం చేశారు. ఆయన మృతికి సంతాపం తెలియజేశారు.

## మరింత సౌకర్యవంతంగా టిటికె ప్రెస్టిజ్ వెట్ గ్రైండర్




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఇళ్లలో గ్రైండిగ్ ఇబ్బందులు తొలగించి ఎలాంటి శ్రమ లేకుండా చేసుకునేందుకు టిటికె ప్రెస్టిజ్ కంపెనీ తమ వెట్ గ్రైండర్ల రేంజికి టైమర్ అమర్చిన అన్వేషణాత్మకమైన పిడబ్ల్యుజి 09 వెట్ గ్రైండర్ ని జోడించింది. దీనిలో అత్యంత ఇన్నోవేటివ్ ఫీచర్ 90 నిముషాల వరకు టైమ్ సెట్ చేసుకునేందుకు ఉపయోగపడే డిజిటల్ టైమర్ సహాయంతో కాలపరిమితి పూర్తవగానే గ్రైండర్ దానికదే ఆగిపోతుంది. 200 డబ్ల్యు మోటార్ మీ గ్రైండింగ్ అవసరాలన్నింటికీ చక్కగా సరిపోతుంది. అడ్వాన్స్ లిడ్ లాకింగ్ వ్యవస్థ వల్ల మూత తేలిగ్గా అటాచ్ చేసుకుని, తొలగించవచ్చు. మూత పారదర్శకంగా ఉండడం వల్ల పిండి ఎలా నలుగుతోంది తేలిగ్గా చూడవచ్చు, ఇంకా ఎంత నలగాలన్నది తెలుసుకోవచ్చు. పిడబ్ల్యుజి 09 ఆవిష్కారంతో టిటికె ప్రెస్టిజ్ వంట పనివారిని సాధికారం చేస్తోంది. పిడబ్ల్యుజి 09 రిటైల్ ధర రూ.7595లో ప్రెస్టిజ్ ఎక్స్క్లూజివ్ స్టోర్లు, దేశంలోని లీడింగ్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంటుంది.

## హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ సిస్టమాటిక్ రిటైర్మెంట్ ప్లాన్ ఆవిష్కరణ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : భారతదేశ అగ్రగామి జీవిత బీమా సంస్థల్లో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ తాజాగా హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ సిస్టమాటిక్ రిటైర్మెంట్ ప్లాన్ ను ఆవిష్కరించింది. ఇది ఇండివిడ్యువల్, గ్రూప్, నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్, సేవింగ్స్ డిఫర్డ్ యాన్యుటీ ప్లాన్. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ సిస్టమాటిక్ రిటైర్మెంట్ ప్లాన్ అనేది పాలసీదారులు తమ యాన్యుటీ వడ్డీరేట్లను పాలసీ తీసుకునే సమయంలోనే లాక్ చేసుకునే అవకాశాన్ని అందిస్తుంది. ఇది ఆయా వ్యక్తులకు రిటైర్మెంట్ అనంతర జీవితం కోసం క్రమశిక్షణాయుతంగా పొదుపు చేసే అవకాశాన్ని, తద్వారా ఆ తరువాత జీవితాంతం హామీ పూర్వక ఆదాయం పొందే అవకాశాన్ని కల్పిస్తుంది. లైఫ్ యాన్యుటీ, లైఫ్ యాన్యుటీ విత్ రిటర్న్ ప్రీమియమ్స్ అనే రెండు ఆప్షన్ల నుంచి ఎంచుకునే అవకాశం ఉందని హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ చీఫ్ యాక్చురీ శ్రీనివాసన్ పార్థసారథి తెలిపారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ పద్మ కుమారి



పెనుగంచిప్రోలు డిసెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జ న్మదినం సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామ పంచా యితీ కార్యాలయంలోముఖ్యమంత్రి జన్మదిన వేడుక లు సర్పంచ్ శ్రీమతి వేల్పుల పద్మకుమారి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారుజన్మదిన వేడుకల్లో భా గంగా కేక్ కట్ చేసి సీఎంకి శుభాకాంక్షలు తెలియచే సారు జగనన్న సంపూర్ణ భుహక్కు లో భాగంగా ఈ రోజు ఓటిఎస్ చేసుకున్న లబ్దిదారులకు భుహక్కు ప త్రాలు అందజెశారు ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు శ్రీవేల్పుల రవి కుమార్ రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు కృష్ణబలిజ పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి తిరుప త మ్మ దేవస్థానం చైర్మన్ శ్రీ యింజం చెన్నకేశవరావు కా కాని పద్మా సచివాలయ సిబ్బంది వలంటీర్లు తదితరు లు పాల్గొన్నారు.

# 16 జిల్లాల్లో 100 శాతం వ్యాక్సినేషన్




హైదరాబాద్, డిసెంబర్ 21,: వ్యాక్సినేషన్‌లో రాష్ట్రం స్పీడ్ పెంచింది. ఓవైపు కరోనా, ఒమిక్రాన్ కేసులు పెరుగుతుండటంతో అందరికి వ్యాక్సిన్ అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ముందుకెళ్తుంది. ఈ నెల 22లోగా కరోనా తొలిడోసు వ్యాక్సినేషన్‌ను 100శాతం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే అన్ని జిల్లాలు కలిపి 98శాతం మందికి తొలిడోసు ఇవ్వగా.. 16 జిల్లాల్లో 100శాతం వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తయింది. 3 జిల్లాల్లో 99 శాతం వ్యాక్సినేషన్, 8 జిల్లాలో90 శాతానికి పైగా, 6 జిల్లాలో 90శాతం లోపు వ్యాక్సినేషన్ జరిగింది. కాగా కరీంనగర్‌లో జిల్లాలో 82శాతం మందికి రెండో డోసు ఇచ్చారు.రెండో డోసులు వ్యాక్సిన్ తీసుకుంటే కరోనా, ఒమిక్రాన్ వేరియంట్‌లను ఎదుర్కొవడానికి అవకాశం ఉంటుందని వైద్యాధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ కరోనా నిబంధనలు పాటించాలని కోరారు. ఇప్పటి కిప్పుడు పెద్ద ముప్పు లేకున్నా వస్తే ఎదుర్కొవడానికి సంసిద్ధంగా ఉండాలని అధికారులు భావిస్తున్నారు. దీన్లో భాగంగే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ రెండు డోసుల టీకాలు తప్పని సరిగా వేయించాలని అధికారులు భావిస్తున్నారు. మరో వైపు టీకాల్లో రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలంటే టీకా ప్రక్రియ సజావుగా సాగాలని అధికారులు భావిస్తున్నారు.

# పుస్తకాల పండుగ ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 21, :పుస్తకం ఎన్నో సంగతులు చెప్తుంది.. పుస్తకం ఎన్నో అనుభవాలను కళ్లకు కట్టినట్టు చూపిస్తోంది.. ఎన్నో అనుభూతుల్ని మిగులుస్తోంది. అలా ఎన్నో సంగతులు చెప్పే పుస్తకాలు ఒకే దగ్గర వందలు, వేల సంఖ్యలో దొరుకుతే ఇంకేముంది.. పుస్తక ప్రియులకు పండగే పండగ. నగరంలో 10 రోజుల పాటు సాగే పుస్తక పండగ ఎందరో పుస్తక అభిమానుల మన్ననలు పొందుతోంది. చినిగిన చొక్కా వేసుకో.. కానీ మంచి పుస్తకం కొనుక్కో అని అంటారు కదా? కంప్యూటర్ యుగంలో.. ల్యాప్‌టాప్ కాలంలో.. ట్యాబ్‌లలో చదువులే ఎక్కువైన పరిస్థితిలో కూడా పుస్తకాలను ఆదరించేవారు ఉన్నారంటే నమ్మగలమా? అవును నిజం.. చదివేవారు.. అమ్మేవారు.. కొనేవారు.. అందరినీ ఒకేచోట చూడాలని అనుకుంటే మాత్రం ఛలో ఎన్టీఆర్ స్టేడియం.చదవడం ఓ వరం.. పుస్తకం చదువినంతసేపు రచయితతో పాటు కథలోనే కదలాడుతూ ఉండే అవకాశం మనకు ఉంటుంది. అలాంటి ఎన్నో కథనాలు, నాటకాలు, సిద్ధాంతాలు, ఎందరో మహానుభావుల జీవిత చరిత్రలు, సైన్స్, టెక్నాలజీ, సాహిత్యం.. ఒక్కటేమిటి కొన్ని వేల, లక్షల పుస్తకాలు ఒకే చోట పోగుచేసుకున్నాయి. హైదరాబాద్ నగరంలో ఇందిరా పార్క్ దగ్గర ఎన్టీఆర్ స్టేడియంలో పుస్తకాల పండుగలో జాతర వాతావరణమే మనకు కనిపిస్తుంది.అయితే, గతంలో కంటే భిన్నంగా ఎంతో సాహసం చేసి ఏర్పాటు చేస్తున్న బుక్ ఫెయిర్ ప్రదర్శనకు సందర్శకులు సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు. కచ్చితంగా కోవిడ్ నిబంధనలు పాటించి మాస్కులు ధరించి రావాలని కోరుతున్నారు. తెలుగు, తమిళం, మళయాళం, హిందీ, ఇంగ్లీష్.. ఇలా 8 భాషలకు చెందిన పుస్తకాలు బుక్ ఫెయిర్‌లో ప్రదర్శనలో ఉన్నాయి.పది రోజుల పాటు సాగే బుక్ ఫెయిర్ ప్రతి రోజు మధ్యాహ్నం 12.30 నుంచి రాత్రి 8.30 వరకు.. శని, ఆదివారాల్లో, ఇతర పబ్లిక్ హాలీడేస్‌లో మధ్యాహ్నం 12.30 నుంచి రాత్రి 9గంటల వరకు నిర్వహిస్తారు. విద్యార్థులు, లెక్చరర్లు ఐడీ కార్డులు చూపిస్తే అనుమతిస్తారు. ఇతరులకు టికెట్లు నామమాత్రంగా ఉండనున్నాయి.

# వారానికి 4 రోజులపని



వారానికి ఆరు రోజుల పని నుంచి వారానికి 5 రోజుల పనికి చాలా కార్పోరేట్ కంపెనీలు.. ప్రభుత్వ సంస్థలు వచ్చాయి. ఇప్పుడు వారానికి నాలుగు రోజుల పని విధానం వైపు అంతా అడుగులు వేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా భారత ప్రభుత్వం ఈ విధానంపై మొగ్గు చూపుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. భారత్ లో వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి వేతనాలు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు, వృత్తిపరమైన భద్రతపై నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను అమలు చేసే అవకాశం ఉందని ఒక సీనియర్ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ పీటీఐ వార్తా సంస్థ తెలిపింది. ఈ కొత్త కోడ్‌ల ప్రకారం, ప్రస్తుతం ఉన్న ఉపాధి, పని సంస్కృతికి సంబంధించిన అనేక అంశాలు మారవచ్చు. ఈ మార్పులు ఉద్యోగుల టేక్-హోమ్ జీతం, పని గంటలు, వారపు రోజుల సంఖ్యతో సహా మరిన్ని విషయాల్లో జరగొచ్చని తెలుస్తోంది.లేబర్ కోడ్‌లు అమలు అయితే, భారతదేశంలోని ఉద్యోగులు ప్రస్తుత ఐదు రోజుల పనివారానికి భిన్నంగా, వచ్చే ఏడాది నుండి నాలుగు రోజుల పనివారాన్ని ఆస్వాదించగలిగే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రతిపాదన వచ్చినా వారానికి 48 గంటల పనిని పూర్తి చేయాలని కార్మిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేయడంతో ఆ నాలుగు రోజుల్లో ఉద్యోగులు 12 గంటలు పని చేయాల్సి ఉంటుంది. అంటే వారంలో నాలుగు రోజుల పాటు ప్రతి రోజూ 12 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. మిగిలిన మూడు రోజులు సెలవు దినాలుగా ఉంటాయి.లేబర్ కోడ్‌లు కూడా ఒకసారి అమలులోకి వస్తే, ఉద్యోగుల టేక్-హోమ్ చెల్లింపులో తగ్గింపు ఉంటుంది.సంస్థలు అధిక ప్రావిడెంట్ ఫండ్ బాధ్యతను భరించవలసి ఉంటుంది.ప్రతిపాదిత లేబర్ కోడ్‌లను అంచనా వేస్తున్న నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కొత్త చట్టాలు ఉద్యోగులు వారి బేసిక్ పే.. ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్)ను లెక్కించే విధానంలో పెద్ద మార్పును తీసుకువస్తాయి. ఈ కొత్త కోడ్‌ల ప్రకారం, ప్రతి నెలా వారి పీఎఫ్ ఖాతాకు ఉద్యోగుల కంట్రిబ్యూషన్ పెరుగుతుంది. దీని వలన నెలవారీ ఇంటికి తీసుకువెళ్ళే జీతం(టెక్ హోమ్) తగ్గుతుంది. నిబంధనలు అలవెన్స్‌లను 50 శాతానికి పరిమితం చేశాయి. అంటే జీతంలో సగం ప్రాథమిక వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్‌కు సహకారం ప్రాథమిక వేతనం, డియర్‌నెస్ అలవెన్స్ తో కూడిన ప్రాథమిక వేతనం శాతంగా లెక్కిస్తారు.ప్రస్తుత లేబర్ నిబంధనల ప్రకారం, పీఎఫ్ బ్యాలెన్స్‌కు యజమాని శాతం-ఆధారిత సహకారం ఉద్యోగి ప్రాథమిక వేతనం.. డియర్‌నెస్ అలవెన్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు ఒక ఉద్యోగి జీతం 50,000 నెలకు ఉంటే, వారి బేసిక్ పే 25,000 కావచ్చు. మిగిలిన 25,000 అలవెన్స్ లలోకి వెళ్ళవచ్చు. అయితే, ఈ బేసిక్ పే పెరిగితే, మరింత పీఎఫ్ తీసివేయడం జరుగుతుంది. తద్వారా ఇన్-హ్యాండ్ జీతం తగ్గుతుంది. యజమాని/కంపెనీ సహకారం పెరుగుతుంది.లేబర్ కోడ్‌లు ఖరారు అయినతరువాత వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలులోకి రానుంది.

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నాలుగు లేబర్ కోడ్‌ల క్రింద నిబంధనలను ఖరారు చేసింది. ఇప్పుడు కార్మికులు ఉమ్మడి సబ్జెక్ట్ అయినందున రాష్ట్రాలు తమ వంతుగా నిబంధనలను రూపొందించాలి. ఈ నాలుగు లేబర్ కోడ్‌లు వచ్చే ఆర్థిక సంవత్సరంలో 2022-23లో అమలులోకి వచ్చే అవకాశం ఉంది, ఎందుకంటే పెద్ద సంఖ్యలో రాష్ట్రాలు వీటిపై ముసాయిదా నిబంధనలను ఖరారు చేశాయి" అని సీనియర్ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ పిటిఐ పేర్కొంది. "ఫిబ్రవరి 2021లో ఈ కోడ్‌లకు సంబంధించిన ముసాయిదా నిబంధనలను ఖరారు చేసే ప్రక్రియను కేంద్రం పూర్తి చేసింది. అయితే కార్మికులు అనేది ఉమ్మడి సబ్జెక్ట్ కాబట్టి, రాష్ట్రాలు కూడా వీటిని ఒకేసారి అమలు చేయాలని కేంద్రం కోరుతోంది."

# సంపూర్ణ హక్కు కల్పించాము.. ఆస్తులు విలువను పెంచాం

## శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి





నరసరావుపేట. ప్రజాపాలన :సంపూర్ణ హక్కును కల్పించాము ఆస్తులు విలువ పెంచామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారంజగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమన్ని టౌన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ ప్రారంభ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, లబ్ధిదార్లులు హాజరవ్వగా.. పథకం గురించి అధికారులు మరోమారు వివరించారు. పేదవారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఎన్నో మంచి కార్యక్రమాలు చూసి తెలుగుదేశం పార్టీ నేతలు ఓర్చుకోలేక పోతున్నారని ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ద్వారా ఇళ్లు నిర్మించుకున్న లబ్దిదారులు తమ ఇళ్ళపై సర్వ హక్కులతో పాటు ప్రభుత్వము ద్వారా రిజిష్టర్డ్ దస్తావేజు పొందుటకు జగనన్న కల్పిస్తున్న సదావకాశమే "జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకమని శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. గృహనిర్మాణ సంస్థ వివిధ సంస్థల నుంచి ఋణాలు సేకరించి గృహాలు నిర్మించుకొనుటకు లబ్దిదారులకు అందజేస్తుందన్నారు. ఇంటి నిర్మాణం కోసం ఎన్నో ఏళ్ల క్రితం రుణాలు తీసుకొని ఆర్థిక కారణాల వల్ల తిరిగి చెల్లించలేకపోయిన వారు అనేక మంది అని, అట్టి ఋణమును తిరిగి వాయిదాల పద్దతులలో లబ్దిదారులు వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుందన్నారు. వడ్డీతో సహా బకాయి మొత్తము చెల్లించినప్పటికీ, లబ్దిదారులకు ఇంటిపై ఏ హక్కు పత్రము గతంలో లభించేది కాదని చెప్పుకొచ్చారు.గత ప్రభుత్వాలు కేవలం ఈ రుణాలపై వడ్డీలు మాత్రమే మాఫీ చేశాయని.. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లబ్దిదారుల సాధక బాధలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయించిన అతి తక్కువ మొత్తమును ఏక కాలములో చెల్లించిన వారికి ఇంటిపై సర్వహక్కులను కలుగచేయాలనే సదుద్దేశ్యంతో జగనన్న ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయతల పెట్టిందన్నారు. లబ్దదారులకు ఎంతో మేలు చేసే ఈ పథకం ద్వారా.. నిర్దేశంచబడిన మొత్తం చెప్పించిన వారికి రిజిస్టర్డ్ దస్తావేజు అదిస్తున్నమని అన్నారు. పథకం ద్వారా లబ్ది పొందేందుకు డబ్బు ఎందుకు కట్టాలని టిడిపి నేతలు ప్రశ్నిచడంలో అర్థం లేదన్నారు. జీవి ఆంజనేయులు లాంటి వ్యక్తులు టిడిపి అధికారంలోకి ఉన్నంత కాలం ఓటీఎస్ విధానం గురించి ఎందుకు ఆలోచించలేదు అని ప్రశ్నించారు. పేదవారి ఇంటి కాగితాలు పెట్టి రుణాలు పొందాలి అంటే డాక్యుమెంట్లు పక్కగా ఉంటేనే ఇస్తారని, కాగితాలు అంటూ ఉంటే ఆ ఆస్తి లీగల్ గా మనది అనే ధీమా ఉంటుందన్నారు. టిడిపి అధికారం లోకి వస్తే ఈ విధానాన్ని రద్దు చేస్తామని అనడం హాస్యాస్పదం అన్నారు. టిడిపి అధికారం లోకి రాదు, ఈ విధానం రద్దు కాదు అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు టిడిపి నేతల మాటలు నమ్మి ఈ పథకం ద్వారా వచ్చే ప్రయోజనాన్ని దూరం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఉగాది వరకు పథకాన్ని అమలు చేసి ఇంకా ఎంతమంది పథకం ద్వారా లబ్ధి పొందే విధంగా చూడాలని జగన్ నిర్ణయించుకోవడం సంతోషకరమన్నారు. రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నామని ప్రజలంతా ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు నియోజకవర్గం పరిధిలో దాదాపు 550 పైచిలుకు మంది లబ్ధిదారులకు కు ఈ కార్యక్రమంలో పట్టాలను అందజేశారు. అంతకు ముందు సచివాలయ సిబ్బంది రమేష్ రూపొందించిన ప్రభుత్వ పథకాల పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ శేషిరెడ్డి , ఎమ్ఆర్వో రమణా నాయక్ , ఎండీఓ అర్జున్ రావు , హౌసింగ్ ఈఈ , నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ , ఎంపీపీ మూరబోయిన శ్రీనివాస రావు , రొంపిచర్ల ఎంపీపీ వెంకటరావు-బాల నాగమ్మ , జెడ్పీటీసీ చిట్టిబాబు , రొంపిచర్ల జెడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి , సర్పంచ్ లు, గ్రామ- వార్డ్ సచివాలయాల అడ్మిన్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నరసరావుపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడుగా కొలు ముల సైదా



నరసరావుపేట. ప్రజాపాలన :నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన కొలు ముల సైదా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న టు పార్లమెంటు అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అధికారంగా సోమవారం రాత్రి ప్రకటించినట్టు సైదా అన్నారు ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ నా మీద నమ్మకం తో ఈ పదవి బాధ్యతలు అప్ప చెప్పినందుకు జీవీ ఆంజనేయులు ఆయనకు కృతజ్ఞతలు అని ఈ ఒక్క పదవి నాకు రావడానికి సహకరించిన కోడెల శివరాం కి ధన్యవాదాలు అని ఆయన అన్నారు ఒక కార్యకర్తగా కోడెల కుటుంబాని నమ్ముకున్నందుకు ఈ పదవి నాకు వరిచిదని నా మీద నమ్మకంతో ఈ బాధ్యత గా కోడెల శివరాం కు రుణపడి ఉంటానని ఆయన అన్నారు.

# నష్టాల్లో ఏపీ ఎయిర్ పోర్టులు

విజయవాడ, డిసెంబర్ 21,:భారీ నష్టాల కారణంగా రాష్ట్రంలోని ప్రధాన మూడు విమానాశ్రయాలను ప్రైవేటు సంస్థలకు లీజుకివ్వడానికి కేంద్రం ప్రణాళిక సిద్ధం చేసింది. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా 136 ఎయిర్‌పోర్టులను కలిగి ఉంటే, అందులో ఆరు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఇందులో ఒక్క దొనకొండ తప్ప మిగతా రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, కడప నుంచి ప్రతి రోజు సర్వీసులు నడుస్తున్నాయి. ఈ విమానాశ్రయాల నష్టం ప్రతి ఏటా భారీగా పెరుగుతుండటంతో వీటిని నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ (ఎన్ఎంపీ) కింద దశల వారీగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (పీపీపీ) విధానంలో ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టనున్నట్లు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకటించింది. 2022 నుంచి 2025 లోగా మొత్తం 25 ఎయిర్‌పోర్టులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి టెండర్లు పిలవనుంది. మొత్తం 50 ఏళ్లు నిర్వహించుకునే విధంగా టెండర్లు పిలవనున్నారు. తొలి దశలో చేపట్టిన 25 విమానాశ్రయాల్లో రాష్ట్రానికి చెందిన రాజమండ్రి, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలు ఉన్నాయి. ఇందులో విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలకు అంతర్జాతీయ విమానాశ్రయ హోదా ఉండటంతో ఈ రెండింటికి మంచి డిమాండ్ ఏర్పడుతుందని అంచనా. విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొత్తగా భోగాపురంలో నిర్మించడానికి ఇప్పటికే జీఎంఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రంలో ఏఏఐ ఆధ్వర్యంలో నడిచే విమానాశ్రయం కడప ఒక్కటే మిగిలి వుండగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే విమానాశ్రయంగా కర్నూలు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయం మిగలనుంది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా.. రాజమండ్రి, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలను పీపీపీ విధానంలో ప్రైవేటు సంస్థలకు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కానీ ఇంకా విధివిధానాలు పంపలేదు. ఈ మూడు విమానాశ్రయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భూమి సేకరించి ఇచ్చింది. అందువల్ల రాష్ట్ర వాటాపై స్పష్టత రావాలి. విధివిధానాలు వస్తేనే ఆ విషయం తేలుతుంది.రాష్ట్రంలో గడిచిన మూడేళ్లలో ఒక్క విశాఖ విమానాశ్రయం తప్ప మిగిలిన విమానాశ్రయాలు ఒక్కసారి కూడా లాభాలు నమోదు చేయలేదని ఏఏఐ తాజాగా విడుదల చేసిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2018?19లో మొత్తం ఆరు విమానాశ్రయాల నష్టం రూ.130.24 కోట్లు ఉండగా, అది 2020?21 నాటికి రూ.191.5 కోట్లకు చేరింది. 2019?20లో విశాఖ విమానాశ్రయం రూ.2.29 కోట్ల లాభాలను నమోదు చేయగా, కోవిడ్ దెబ్బతో 2020?21 నాటికి రూ.29.37 కోట్ల నష్టాలను ప్రకటించింది. దొనకొండ ఎయిర్‌స్ట్రిప్ట్ నిర్వహణలో లేకపోయినప్పటికీ సెక్యూరిటీ సిబ్బంది కోసం ఏటా కొన్ని లక్షలు వ్యయం చేయాల్సి వస్తోంది.

# సినిమా థియేటర్లలో టిక్కెట్లు, అల్పాహారాలు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు






ఒంగోలు : సినిమా థియేటర్లలో టిక్కెట్లు, అల్పాహారాలు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.అధిక ధరలకు టిక్కెట్లు విక్రయిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ,నగరంలోని రత్నమహల్ థియేటర్ ను , కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. థియేటర్ లోని టిక్కెట్ బుకింగ్ రూమ్, టిక్కెట్ ధరల పట్టిక, ఆన్ లైన్ లో నమోదైన టిక్కెట్ ధరల నకళ్లను పరిశీలించారు. కంప్యూటర్ లో నమోదైన వివరాలపై ఆరాతీశారు. టిక్కెట్లు కొనుగోలు చేయడానికి వచ్చిన పౌరులతోనూ కలెక్టర్ మాట్లాడారు. తరచూ సినిమాలు చూస్తుంటారా అంటూ ఆరాతీశారు. టిక్కెట్ ధర ఎంత, మీరు కొనుగోలు చేసిన ధర ఎంత , ఎప్పుడూ ఇక్కడికే వస్తున్నారా అని పలు ప్రశ్నలు వేసి, వారినుంచి వివరాలు రాబట్టారు. థియేటర్లో అల్పాహార శాలను పరిశీలించారు. అక్కడ విక్రయిస్తున్న పాప్ కార్న్, కూల్ డ్రింక్స్, అల్పాహార ధరలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేయడానికి వచ్చిన వారితో కలెక్టర్ మాట్లాడి ధరలపై ఆరాతీశారు. అల్పాహారం నాణ్యతా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. బోర్డు పై ప్రకటించిన ధరలు, కంప్యూటర్ల ద్వారా ఇస్తున్న బిల్లులను పరిశీలించారు. థియేటర్ అనుమతులు, లైసెన్స్ పునరుద్ధరణ, తదితర దస్త్రాలను ఆయన నిశితంగా పరిశీలించారు. 12 మంది సిబ్బంది ఉన్నారని మేనేజర్ చెప్పడంతో వారికి చట్టప్రకారం తగిన వేతనాలు చెల్లిస్తున్నారా అని ఆరా తీశారు. థియేటర్లో మరుగుదొడ్లను ఆయన స్వయంగా పరిశీలించారు. పారిశుధ్యం మెరుగ్గా ఉండాలని ఆయన సూచించారు.ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన జి.ఓ. నెం: 35ను పక్కాగా అమలు పరచాల్సిందేనని,కలెక్టర్ స్పష్టం చేశారు. చట్టప్రకారం థియేటర్లను నడపాలన్నారు. చట్టప్రకారం అనుమతి పొందిన షోలను ప్రదర్శించాలని, ఉదయం ఆరు గంటల నుంచి ప్రదర్శనలు ఇవ్వరాదన్నారు. నిర్ణయించిన ధరలకంటే, అధిక ధరలకు టిక్కెట్లను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కూల్ డ్రింక్స్, తినుబండారాలు కూడా అధిక ధరలకు విక్రయించరాదని హెచ్చరించారు. చట్టప్రకారం థియేటర్లలో కనీస సదుపాయాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. థియేటర్ యాజమాన్యం అక్రమాలు, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.ఆయన వెంట ఆర్.డి.ఓ. ప్రభాకరరెడ్డి, తహసిల్దార్ ఎమ్.డి. నయీమ్ అహ్మద్ లు ఉన్నారు.

# సంక్రాంతి రేస్ నుంచి భీమ్లా అవుట్




పవర్స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు మంగళవారం మేకర్స్ బ్యాడ న్యూస్ చెప్పారు. సంక్రాంతి రేసు నుంచి ఈ సినిమా తప్పుకుందని స్పష్టం చేశారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ రానా దగ్గుబాటి తొలిసారి కలిసి నటిస్తున్న చిత్రం భీమ్లా నాయక్. మలయాళంలో పృథ్వీరాజ్ కుమార్ సిద్ధిక్ కలిసి నటించిన యాక్షన్ డ్రామా అయ్యప్పనుమ్ కోషియుమ్. అక్కడ భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ఈమూవీని తెలుగులో భీమ్లా నాయక్ పేరుతో రీమేక్ చేసిన విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని సంక్రాంతికి జనవరి 12న రిలీజ్ చేస్తున్నాం. ఎట్టిపరిస్థితుల్లోనూ వెనకడుగువేసేది లేదంటూ గత కొన్ని రోజులుగా చెబుతూ వచ్చిన మేకర్స్ ఎట్టకేలకు భీమ్లా నాయక్‌ని సంక్రాంతి రేస్ నుంచి తప్పించారు. ఈ విషయాన్ని మేం ముందే చెప్పేశాం. డేట్ కూడా ఫిబ్రవరి 25కు మారుతుందన్నది కూడా క్లారిటీ గా చెప్పాం. అంతే కాకుండా భీమ్లా రిలీజ్ వాయిదా కోసం ప్రొడ్యూసర్స్ ప్రత్యేకంగా మంగళవారం మీడియా ముందుకు రానున్నారన్నది కూడా చెప్పాం. ఈ రోజు అదే జరిగింది.మేము చెప్పినట్టుగానే మంగళవారం ఉదయం దిల్ రాజు ఆఫీస్ లో ప్రొడ్యూసర్స్ గిల్డ్ సభ్యులు కె.ఎల్. దామోదర ప్రసాద్ స్రవంతి రవికిషోర్ డీవీవీ దానయ్య యువీ క్రియేషన్స్ వంశీ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ వై. రాజీవ్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమై భీమ్లా నాయక్ రిలీజ్ ని వాయిదా వేస్తున్నట్టుగా ప్రకటించారు. తమ విజ్ఞప్తికి పవన్ కల్యాణ్ నిర్మాత సానుకూలంగా స్పందించారని పెద్ద సినిమాలు బరిలో వున్నప్పుడు ఇలాంటి ఇబ్బందులు వస్తుంటాయని ఈ సందర్భంగా దిల్ రాజు మీడియాకు వివరించారు.అంతే కాకుండా సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న భీమ్లా నాయక్ ఫిబ్రవరి 25న ప్రేక్షకుల ముందుకొస్తుందని ఈ సందర్భంగా దిల్ రాజు ప్రకటించడంతో పవన్ అభిమానులు ఉసూరు మంటూ నిట్టూస్తున్నారు. దీనిపై అభిమానుల నుంచి ఇంత వరకు ఎలాంటి స్పందన రాలేదు. సోషల్ మీడియా వేదికగా పవన్ ఫ్యాన్స్ భీమ్లా నాయక్ రిలీజ్ వాయిదాపై ఏ స్థాయిలో స్పందిస్తారో.. ఎంత రచ్చ చేస్తారో వేచి చూడాల్సిందే.

## మెగా మేనల్లుడితో సీటీమార్ దర్శకుడి మైత్రీ..!



ఇటీవల 'రిపబ్లిక్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్.. ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయారు. ప్రస్తుతం తేజ్ చేతిలో 'భమ్ బోలేనాథ్' ఫేమ్ కార్తీక్ వర్మ దండు తెరకెక్కించనున్న మిస్టికల్ థ్రిల్లర్ ఉంది. అగ్ర దర్శకుడు సుకుమార్ ఈ సినిమా నిర్మాణంలో భాగస్వామిగా ఉండటమే కాకుండా.. స్టోరీ – స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. దీని తర్వాత సంపత్ నంది దర్శకత్వంలో సుప్రీం హీరో ఓ మూవీ కమిట్ అయ్యారని వార్తలు వస్తున్నాయి.'సీటీమార్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న డైరెక్టర్ సంపత్ నంది.. ఇప్పటికే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో 'రచ్చ' మూవీ తెరకెక్కించారు. ఈ క్రమంలో మెగా హీరో సాయి తేజ్ తో సినిమా చేయడానికి రెడీ అయ్యారని తెలుస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరోలందరితో ప్రాజెక్ట్స్ సెట్ చేస్తున్న అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్.. ఇప్పుడు సాయి తేజ్ చిత్రాన్ని నిర్మించనుందని టాక్ నడుస్తోంది.గతంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో సాయి ధరమ్ తేజ్ 'చిత్రలహరి' అనే మంచి ఎంటర్టైనర్ కోసం కలిసి పని చేసారు. తేజ్ సోదరుడు పంజా వైష్ణవ్ తేజ్ 'ఉప్పెన' చిత్రంతో మైత్రీ సంస్థ ద్వారానే హీరోగా లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు సాయి తేజ్ తో మరోసారి మైత్రీ నిర్మాతలు చేతులు కలుపబోతున్నారని తెలుస్తోంది.రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాయి తేజ్.. పూర్తిగా కోలుకుంటున్నాడు. వచ్చే ఏడాది తిరిగి సెట్స్ లో అడుగు పెట్టనున్నారు. కార్తీక్ దండు సినిమా షూటింగ్ పూర్తి చేసిన తర్వాత.. సంపత్ నంది ప్రాజెక్ట్ ని ప్రారంభించే అవకాశం ఉంది. సాయి తేజ్ కొత్త ప్రాజెక్ట్ గురించి మైత్రీ మూవీ మేకర్స్ త్వరలోనే అధికారిక ప్రకటన చేయబోతున్నారని సమాచారం.

# సాయిపల్లవిలో ఆ కోణం ఎంతో స్వీటెస్ట్




నేచురల్ స్టార్ నాని నటించిన శ్యామ్ సింగరాయ్ డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది. రిలీజ్ కి ముందు చిత్రబృందం ప్రచారంలో స్పీడ్ పెంచిన సంగతి తెలిసిందే. నాని- సాయి పల్లవి- కృతి శెట్టి - మడోన్నా సెబాస్టియన్ ప్రచారంలో బిజీగా ఉన్నారు.సాయి పల్లవి తనలోని స్వీటెస్ట్ యాంగిల్ ని ప్రెజెంట్ చేసిన తీరు విస్మయపరిచింది. చివరి ఇంటర్వ్యూకి నాని పక్కన కూర్చున్న సాయి పల్లవి తన సీట్ నుంచి లేచి మడోన్నా సెబాస్టియన్ కి ఇచ్చింది. అప్పటి వరకు నానికి ఇరువైపులా సాయి పల్లవి- కృతిశెట్టి కూర్చున్నారు. ఛానెల్ టీమ్ నాని పక్కన సాయి పల్లవి ఉండాలని కోరుకుంది. అయితే తన స్నేహితురాలు సెబాస్టియన్ కి చివరి ఇంటర్వ్యూ బావుండాలని తాను కోరుకుంది. నిజానికి సాయిపల్లవి అంతటి త్యాగం చేయాల్సిన అవసరం లేదు. కానీ తన సాటి వారి గురించి ఆలోచించే మానవత్వమే మనిషిని గొప్పగా నిలబెడుతుంది. ఒకరికి చేసే సాయం అది ఏదో ఒక రూపం లో తిరిగి తననే చేరుతుందని అంటారు. సాయిపల్లవి ఎంతో డౌన్ టు ఎర్త్ ఉండడమే గాక ఇలాంటి సాయాలెన్నో చేశారని కొలీగ్స్ చెబుతారు. శ్యామ్ సింగరాయ్ టీమ్ దక్షిణాదిలోని నాలుగు భాషలను విడుదల చేస్తోంది. మలయాళ వెర్షన్ ప్రమోషన్స్ కోసం టీమ్ కొచ్చిన్ వెళుతోంది. శ్యామ్ సింగరాయ్ ని అన్ని దక్షిణాది భాషల్లో విడుదల చేస్తూ నాని ప్రచారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. తన కెరీర్ బెస్ట్ సినిమా అవుతుందని అతడు నమ్మకంగా చెబుతున్నారు

# ఎక్కడ పడితే అక్కడ రష్మిక ఆ స్టెప్స్



పుష్ప సినిమా విడుదల అయ్యి మిశ్రమ స్పందనతో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను నమోదు చేస్తున్నాయి. అంతా కూడా సినిమా లో అల్లు అర్జున్ యాక్షన్ మరియు నటన.. సమంత ఐటెం సాంగ్ మరియు రష్మిక మందన్నా యొక్క గ్లామర్ గురించి మాట్లాడుకుంటున్నారు. సినిమా ప్రమోషన్స్ విడుదలకు ముందు.. విడుదల తర్వాత కూడా జోరుగా సాగుతూనే ఉన్నాయి.సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా అల్లు అర్జున్ ను చాలా కొత్తగా చూపించిందని అభిమానులు అంటున్నారు. ఇదే సమయంలో సమంత అభిమానులు కూడా ఐటెం సాంగ్ లో చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి మాస్ మసాలా పుష్ప రెగ్యులర్ గా సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది.రష్మిక మందన్న ఈ సినిమాలో సామి సామి నా బంగారు సామి అంటే వేసిన డాన్స్ అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమా విడుదలకు ముందు నుండే ఈ పాటలోని ఒక స్టెప్పు బాగా పాపులర్ అయ్యింది. బెండ్ అయ్యి బ్యాక్ ను షేక్ చేస్తూ చేతులు ఆడించే ఆ స్టెప్ ను రష్మిక పలు సందర్భాల్లో వేసింది. ఇటీవల బిగ్ బాస్ షో లో కూడా ఆమె ఆ స్టెప్ వేయడం జరిగింది.ఆ తర్వాత పలు ఇంటర్వ్యూల్లో.. అంతుకు ముందు పలు షో ల్లో కూడా రష్మిక మంద న్నా ఆ స్టెప్పును చేసి చూపించింది. చాలా చోట్ల రష్మిక ఆ పాటకు స్టెప్పు వేయడంతో నెట్టింట మీమ్స్ పడుతున్నాయి. రష్మిక పుష్ప ప్రమోషన్ అనగానే వెంటనే ఆ స్టెప్ వేసేందుకు సిద్దం అయి పోతుంది అంటూ మీమ్స్ కుప్పలు తెప్పలుగా పడ్డాయి.సామి సామి పాట వినడానికి మరియు చూడ్డానికి కూడా చాలా బాగుందనే అభిప్రాయం అందరిలో ఉంది. అయితే ఆ పాట స్టెప్ ను ఇలా ఎక్కడ పడితే అక్కడ వేయడం అవసరమా అన్నట్లుగా కొందరు బన్నీ అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు రష్మికను ఉద్దేశించి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అల్లు అర్జున్ ఈ సినిమాలో ఎంత మాస్ గా కనిపించాడో అంతే మాస్ గా రష్మిక కనిపించింది.అయితే ఆమె అలా కూడా గ్లామర్ షో చేసింది. ఆమె అందాల ప్రదర్శణ పాటల సమయంలో తగ్గలేదు అనడంలో సందేహం లేదు. మొత్తానికి ఈ అమ్మడు పుష్ప తో మరింత మంది అభిమానులను దక్కించుకుంది. పాన్ ఇండియా లెవల్ లో విడుదల అయిన ఈ సినిమా రష్మికకు ఉన్న గుర్తింపును పెంచింది అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా రష్మిక ప్రస్తుతం తెలుగు.. తమిళం.. కన్నడం మరియు హిందీ సినిమాల్లో నటిస్తూ చాలా బిజీగా ఉంది.

# శంకర్ కంటే ఆయన డాటర్ స్పీడ్ గా ఉందే!




గతంలో హీరోల ఫ్యామిలీ నుంచి హీరోలే వచ్చేవారు ..అలాగే హీరోయిన్స్ ఫ్యామిలీ నుంచి హీరోయిన్స్ మాత్రమే వచ్చేవారు. కానీ ఇటీవల కాలంలో ట్రెండ్ పూర్తిగా మారిపోయింది. హీరోలు కూడా తమ కుమార్తెలు హీరోయిన్స్ గా పేరు తెచ్చుకోవడానికి అంగీకరిస్తున్నారు.ఇక ఇదే సమయంలో దర్శకులు కూడా తమ పుత్రికా రత్నాలను హీరోయిన్స్ గా చూడటానికి ఎంతమాత్రం సంకోచించడం లేదు. వాళ్ల డాటర్స్ మంచి చదువులు చదివినప్పటికీ చిన్నప్పటి నుంచి సినిమా వాతావారణంలో పెరగడం వలన సినిమాలు చేయడానికి ఎక్కువ ఉత్సాహాన్ని చూపుతున్నారు.ప్రియదర్శన్ ఎంత గొప్ప దర్శకుడు అనేది అందరికీ తెలిసిందే. ఎంతటి భారీ సినిమాలనైనా అలవోకగా తీసేయడం ఆయన ప్రత్యేకత. తన సినిమాలకి సంబంధించిన విషయాలను గురించి తప్ప ఆయన మరో విషయాన్ని గురించిన ఆలోచన చేస్తున్నట్టుగా ఎక్కడా కనిపించరు. అలాంటి ప్రియదర్శన్ కూడా సినిమాల్లో నటించడానికి తన కూతురు కల్యాణికి ఎంతో స్వేచ్ఛను ఇచ్చారు.దాంతో ఆమె నటిగా తనని తాను నిరూపించుకునే దిశగా ప్రయత్నాలు చేస్తూ వెళుతోంది. ఇప్పుడిప్పుడే పెద్ద పెద్ద ప్రాజెక్టులలో అవకాశాలను అందుకుంటూ ముందుకు వెళుతోంది. ఆ జాబితాలోనే శంకర్ కూతురు అదితి కూడా చేరిపోయింది.సౌత్ సినిమా భారీ తనాన్ని ప్రపంచపటానికి పరిచయం చేసిన దర్శకుడు శంకర్. బలమైన కథాకథనాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఉత్తరాది సినిమాలకంటే ముందుగా సౌత్ సినిమాను నడిపించినవారాయన.అలాంటి శంకర్ కూడా తన కూతురు అదితి సినిమాల్లోకి రావడానికి అభ్యంతర పెట్టలేదు. అయితే ముందుగా చదువు పూర్తి చేసిన తరువాతనే ఆయన తన కూతురు సినిమాల్లోకి రావడానికి అనుమతించారు. ఇటీవలే ఆమె ఎంబీబీఎస్ డాక్టర్ గా పట్టా అందుకుంది. అందుకు సంబంధించిన ఫొటోలను కూడా ఆమె తన ట్విట్టర్ లో పోస్ట్ చేసింది.హీరోయిన్ గా ఆమె కార్తి సినిమా 'విరుమాన్'తో పరిచయమవుతోంది. ఈ సినిమాను సూర్య నిర్మిస్తూ ఉండగా ముత్తయ్య దర్శకత్వం వహిస్తున్నాడు. యువన్ శంకర్ రాజా సంగీతాన్ని సమకూర్చుతున్న ఈ సినిమా చకచకా షూటింగ్ జరుపుకుంటూ ఉండగానే ఆమె మరో సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## కాన్ స్టార్ ని ఓ రేంజ్ లో ఎలివేట్ చేసిన 'అర్జున్ రెడ్డి' డైరెక్టర్.!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన భారీ బడ్జెట్ చిత్రం "పుష్ప ది రైజ్". భారీ అంచనాలు నడుమ గత డిసెంబర్ 17న పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ అయ్యిన ఈ సినిమా అన్ని భాషల్లో కూడా సాలిడ్ వసూళ్ళతో దూసుకెళ్తుంది. అయితే సినిమా పరంగా కాకుండా ఈ సినిమాలో ఐకాన్ స్టార్ నటనకి మాత్రం ప్రతి ఒక్కరూ ఫిదా అయ్యిపోయారు. పుష్ప రాజ్ గా తాను చేసిన లెవెల్లో అనిపించింది. మరి ఆ నటనపై ఇప్పుడు సెన్సషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ఓ రేంజ్ లో తన ఎగ్జైట్మెంట్ తో బన్నీ ని ఎలివేట్ చేశారు. ఈ సినిమాలో అల్లు అర్జున్ పెర్ఫామెన్స్ ఒక హైపర్ సోనిక్ మిస్సైల్ కన్నా తక్కువ కాదని ప్రతి ఒకరు పుష్ప సినిమా చూడండి అల్లు అర్జున్ పెర్ఫామెన్స్ నించుని మరీ అభినందిస్తారు అది కూడా అల్లు అర్జున్ కి చాలదు అని మూవీ హిస్టరీ లోనే తనది ఒక బెస్ట్ పెర్ఫామెన్స్ అని సందీప్ వంగ తెలిపాడు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com